# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,215 | పేజీలు -12 | బుధవారం -03 - జూన్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094




## ఆగస్టు 6 లోపు ట్యాంక్ బండ్‌పై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

- జయశంకర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయకపోవడం విచారకరమన్న కవిత
- అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్
- డిమాండ్లను నెరవేర్చకపోతే భారీ ఉద్యమం చేస్తామని హెచ్చరిక

హైదరాబాద్: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి రోజైన ఆగస్టు 6వ తేదీ లోపు హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై మిగతా 2 లో

## ప్రపంచానికే తెలంగాణను గేట్‌వేగా
# నిలబెట్టాలన్నదే నా కల
### 30 నెలల్లో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చాం

- రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే లక్ష్యం
- పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు
- ప్రభుత్వ పురోగతిని వివరించిన సీఎం రేవంత్ రెడ్డి
- అన్ని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని హర్షం
- 4.5 లక్షల ఇళ్లు నిర్మించాలన్నదే లక్ష్యమని వెల్లడి




హైదరాబాద్: ప్రపంచానికే తెలంగాణను గేట్‌వేగా నిలబెట్టాలన్నది తన కల అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దానికి తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంటే మార్గమని తెలిపారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, మిగతా 2 లో



## తెలుగు జాతి ఎప్పుడూ ఒక్కటే
### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన చంద్రబాబు

- రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో పోటీ పడాలన్న చంద్రబాబు

అమరావతి: తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... రెండు రాష్ట్రాలు భౌగోళికంగా విడిపోయినప్పటికీ, మిగతా 2 లో

## దేశంలోనే 32,000 టన్నుల పసిడి..
### ఇళ్లలోని బంగారం రీసైకిల్ చేద్దాం: ప్రధాని మోదీ పిలుపు



- ఇళ్లలో, ఆలయాల్లో ఉన్న బంగారాన్ని రీసైకిల్ చేయాలని ప్రధాని మోదీ పిలుపు
- బంగారం దిగుమతులు తగ్గించి విదేశీ మారక నిల్వలను కాపాడటమే లక్ష్యం
- ఒక శాతం బంగారం రీసైకిల్ చేసినా దిగుమతులు 30% తగ్గుతాయని నిపుణుల అంచనా

## "ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి"..
## ధర్నాకు అనుమతి నిరాకరణపై
# మమతా బెనర్జీ ఫైర్!

- కోల్‌కతాలో ధర్నాకు పిలుపునిచ్చిన మమతా బెనర్జీ
- ధర్నాకు అనుమతి నిరాకరించిన పోలీసులు
- అనుమతి ఇవ్వకపోయినా ధర్నా నిర్వహిస్తామన్న మమత



పశ్చిమ బెంగాల్: పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమత బెనర్జీ బీజేపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కోల్‌కతాలో తాను చేపట్టబోయే ధర్నాను అడ్డుకోవాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి అంటూ పోలీసులకు బహిరంగంగా సవాల్ విసిరారు. మిగతా 2 లో

# విద్రోహ శక్తుల నుండి రాష్ట్రాన్ని కాపాడుకుందాం
### తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ కోసం 'కేసీఆర్ దళం'
### ఎల్లప్పుడూ ప్రజల గొంతుకగా నిలుస్తుంది

- 'అసమానతలు, అవమానాలు, అణిచివేతల నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన రోజు జూన్ 2
- కేసీఆర్ నాయకత్వంలోనే పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రగతి ప్రస్థానానికి నాంది పడింది
- ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో పార్టీ శ్రేణులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



హైదరాబాద్: జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ అధినేత, ఉద్యమ నాయకుడు మిగతా 2 లో

# విద్రోహ శక్తుల నుండి
## మన తెలంగాణను కాపాడుకుందాం
### జూన్ 2వ తేదీ తెలంగాణ చరిత్రలోనే
### అద్భుతమైన రోజు అన్న కేటీఆర్

- తెలంగాణ ప్రగతి, ప్రజల సంక్షేమనే లక్ష్యంగా బీఆర్ఎస్ పని చేసిందని వ్యాఖ్య
- తెలంగాణ అస్తిత్వానికి రక్షణ కవచంలా నిలబడిందన్న కేటీఆర్



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు మిగతా 2 లో

## భారత్‌లో ఎబోలా కేసులు లేవు.. కానీ!: కేంద్రం కీలక అడ్వైజరీ
### అంతర్జాతీయ ప్రయాణికుల కోసం కేంద్ర ఆరోగ్య శాఖ మార్గదర్శకాలు





- ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించడంతో అప్రమత్తత
- ఈ వైరస్‌కు టీకాలు లేకపోవడంపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళన

## హైదరాబాద్‌లో సభ..
## జనసేనకు హైకోర్టులో చుక్కెదురు!



- హౌస్ మోషన్ పిటిషన్‌ను తిరస్కరించిన న్యాయస్థానం
- సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించనున్న పవన్ కల్యాణ్
- హైదరాబాద్‌లో సభను తీవ్రంగా వ్యతిరేకించిన పార్టీలు



## తిరుపతి కేంద్రంగా రైల్వే డివిజన్.. పాత డిమాండ్‌ను కొత్తగా తెరపైకి తెచ్చిన విజయసాయిరెడ్డి

- తిరుపతి కేంద్రంగా ప్రత్యేక రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్
- కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి విజ్ఞప్తి
- 'బాలాజీ రైల్వే డివిజన్' ఏర్పాటు చేయాలన్నది పాత డిమాండ్ అని వెల్లడి
- ప్రస్తుతం తిరుపతి జిల్లా నాలుగు డివిజన్ల పరిధిలో ఉండటంతో సమస్యలు




## 'ఎస్ఐఆర్'ను సీరియస్ గా తీసుకోవాలి..
# గొడ్డలి పార్టీతో జాగ్రత్త

- ఎస్ఐఆర్‌ను నిర్లక్ష్యం చేయొద్దని పార్టీ శ్రేణులకు చంద్రబాబు ఆదేశం
- చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలంటూ ప్రత్యర్థి పార్టీపై తీవ్ర వ్యాఖ్యలు
- ఎస్ఐఆర్ ప్రక్రియలో మిత్రపక్షాలైన జనసేన, బీజేపీలతో సమన్వయం ముఖ్యం అని సూచన

అమరావతి: ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని, ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా భవిష్యత్తులో నష్టపోతామని తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు గట్టిగా దిశానిర్దేశం చేశారు. మిగతా 2 లో


## తెలంగాణలో పోటీ చేస్తాం..
# నేనే తిరుగుతా
### తెలంగాణ ప్రజలే అండగా నిలిచారు..

- తెలంగాణ ప్రజలే అండగా నిలిచారు..
- మీ ఇష్టానికి మాట్లాడితే నేను భయపడాలా? : పవన్
- నాకు అధికారంపై ప్రేమ లేదు..
- బెదిరింపులకు లొంగే వాడిని కాదు..
- నిరూపణ అయితే స్వాధీనం చేసుకోండి..



హైదరాబాద్: "ఇప్పటి వరకు నిర్ణయించుకోలేదు. మీరు అంటున్నారు గనక చెబుతున్నా. తెలంగాణలో జనసేన ఉంటుంది. మేం ఇక్కడ పోటీ చేస్తాం. అవసరమైతే తెలంగాణలో నేనే తిరుగుతాను. మేమే తిరుగుతాం. మిగతా 2 లో

## జర్నలిస్ట్ కూరకుల గోపి మృతి పట్ల మంత్రి పొంగులేటి దిగ్భ్రాంతి



లోకల్ గైడ్' ఖమ్మం ఖమ్మం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి, 'జనంసాక్షి' బ్యూరో ఇన్‌చార్జి, సీనియర్ జర్నలిస్ట్ కూరకుల గోపి ఆకస్మిక మృతి పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం తీవ్ర ఛాతీ నొప్పితో బాధపడుతున్న ఆయనను కుటుంబ సభ్యులు నగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గోపి మరణవార్త తెలుసుకున్న మంత్రి పొంగులేటి తీవ్ర విచారాన్ని వ్యక్తపరుస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.జర్నలిజం రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గోపి మరణం తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు సద్గతులు కలగాలని, శోకసంతప్త కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జర్నలిస్ట్ గోపి కుటుంబానికి తాము అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




లోకల్ గైడ్ ' ఖమ్మం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి ఖాదర్ బాబా గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం అభినందనీయంఖమ్మం : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా గ్రంథాలయ సంస్థ ఖమ్మం కార్యాలయ ఆవరణలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించబడినవి . ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ ఎం.డి. ఖాదర్ బాబా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ తల్లి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు . ఈ సందర్భంగా చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మార్గదర్శకులైన మహనీయుల సేవలను కొనియాడారు . ముఖ్యంగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు . తెలంగాణ ప్రజల ఆకాంక్షలను దేశవ్యాప్తంగా వినిపిస్తూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన జీవితాంతం చేసిన కృషి ప్రతి తరానికి ఆదర్శమని అన్నారు . జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సా

## ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 2 :నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ను పురస్కరించుకొని మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు పంచ రెడ్డి శ్రీకాంత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటు న్నామన్నారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కీలకంగా ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జర్నలిస్టుల ఎన్నో ఏండ్లుగా స్థానికంగా నిజామాబాదు నగరంలో ఇళ్ల స్థలాల కోసం



ఆశగా ఎదురు చూస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని ఆమె ఇవ్వడం జరిగిందని అన్నారు. అలాగే టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సైతం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పటివరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేలా టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిలకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతిపత్రాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత జర్నలిస్టుల ఉద్యమ కార్యాచరణ ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు వచ్చేవరకు జర్నలిస్టుల పోరాటాలు, ధర్నాలు నిరసనలు ఉంటాయని తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వాగ్మారే సుభాష్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నిజామాబాద్ నగర జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల అంశంపై ప్రభుత్వం స్పందించి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని లేనియెడల ఇళ్ల స్థలాలు వచ్చేవరకు ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## ఈటెలపై అవాకులు, చవాకులు పలుకుతే ఖబర్దార్ ఈటెలపై నీచ రాజకీయాలు చేస్తే తగిన బుద్ధి చెప్తాం

### డిజిపి కి ఫిర్యాదు చేసి రాష్ట్రవ్యాప్తంగా నిరసన తెలుపుతాం

### జిల్లా అధ్యక్షుడు నర్సింగ్ ముదిరాజ్




నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 2: తెలంగాణ రాష్ట్రంలో నికాస్ అయిన ఈటెల రాజేందర్ అలాంటి నాయకుడి పై అవాకు చావాకు లు పలుకుతే తగిన బుద్ధి చెప్తామని, అయన ఎదుగుదలను ఓరవలేకనే కుట్ర పన్నుతున్న వారు కుట్రపూరితమైన తీరును మార్చుకోకపోతే తగిన బుద్ధి చెప్తామని ముదిరాజ్ సంఘం నిజామాబాదు జిల్లా అధ్యక్షుడు యాసల నర్సింగ్ ముదిరాజ్ మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం నిజామాబాదు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల గోష్టిలో మాట్లాడారు. ఆపద ఉందని ఈటల రాజేందర్ అన్న దగ్గరికి వెళ్ళితే ఆదుకొంటారని, ఎలాంటి అక్రమాలకు పాల్పడని వికాసైన నాయకుడని కొనియాడారు . అలాంటి నాయకుడిపై కుట్రపూరితమైన రాజకీయాలు చేస్తే రాష్ట్రంలో ఉన్న 50 లక్షల ముదిరాజ్ ముద్దుబిడ్డలు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రాబోయే రోజులలో బీసీ ముద్దుబిడ్డ అయిన ఈటెల రాజేందర్ కేంద్ర మంత్రి కావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈటల రాజేంద్ర పై నీచ రాజకీయం చేయడం మానుకోకపోతే రాష్ట్రంలో ఉన్నా ముదిరాజ్ ముద్దుబిడ్డలు ఎక్కతాటి తొ తిరుగుబాటు చేయడం ఖాయమని హెచ్చరించారు. ఈటెల రాజేందర్ పై రాత్రికి రాత్రి తప్పుడు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి పరువు తీసే విధంగా వ్యవహరించిన కుట్రను తిప్పి కొడతామని అన్నారు . ఈటెల రాజేందర్ పై దొంగ చాటుగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై చర్యలు చేపట్టాలని రాష్ట్ర డిజిపి కి రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్ ముద్దుబిడ్డలు ఫిర్యాదు చేస్తామని, శాఖ పరమైన చర్యలు తీసుకునే వరకు రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్ ముద్దుబిడ్డలు ఉద్యమ పోరాటం చేసి తీరుతామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎల్లయ్య, వెల్డింగ్ నారాయణ, రంజిత్, సతీష్, కోర్వ సందీప్, కేశు రాజేష్, యాసల నర్సింగ్, శీల శ్రీనివాస్, రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ చొరవతోనే తెలంగాణ రాష్ట్ర సాకారం

### --- పట్టణంలో ని స్వామి వివేకానంద చౌరస్తా లో తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి .



వనపర్తి లోకల్ గైడ్ జూన్ 2 : (అంబటి స్వామి ప్రతినిది )తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్షను గౌరవిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం చిరస్మరణీయమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి చెప్పారు. మంగళ వారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జాతీయ జెండాను ఎగరవేసి, వివేకానంద చౌరస్తాలో తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపాన్ని ఆయన ఆవిష్కరణ చేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించు కునేం దుకు ఎందరో విద్యార్థులు



ఆత్మ బలిదానం చేసు కున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ ప్రజలు, ఉద్యోగులు, కర్షకులు, కార్మికులు, విద్యార్థులు ఎంతోమంది రోడ్లపైకి వచ్చి నిరసనను బలంగా వ్యక్తం చేశారని చెప్పారు. తెలంగాణ ప్రజల మనోభావాలను అర్థం చేసుకుని, అనేక రాజకీయ ఒత్తిళ్లు , సవాళ్లను ఎదుర్కొంటూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సోనియా గాంధీ చూపిన చొరవ వల్లనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక పది సంవత్సరాలు గత పాలకుల పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందన్నారు. గత రెండున్నర సంవత్సరాల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకెళుతుందని, నిరుపేదలకు సంక్షేమ పథకా లు అందుతున్నా యన్నారు. అయ తే, ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కదిరె రాములు, పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా చర్యలు- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

### కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న అదనపు కలెక్టర్



ఖమ్మం , జూన్ -02: లోకల్ గైడ్ : ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటుందని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేశారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాలలో అద్భుతంగా ప్రగతి సాధిస్తుందని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో రాజకీయ నాయకత్వం ఆలోచనలు, కృషితో పాటు ఉద్యోగుల కృషి ఎంతో ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని, ప్రభుత్వ మార్గదర్శకాల



ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా సంక్షేమ పథకాలు చేరుతాయని, సంక్షేమ పథకాలను ఖమ్మం జిల్లాలో పూర్తి పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. గొప్ప చరిత్ర కలిగిన తెలంగాణ ప్రాంత అభివృద్ధికి మనమంతా పునరంకితం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాల సన్నద్ధతపై సీఎంసీ, సైబరాబాద్ పోలీసుల సంయుక్త తనిఖీలు

### నీటి నిల్వల నివారణకు సమన్వయ చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం

### –సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, పోలీస్ కమిషనర్ ఏం.రమేష్



సైబరాబాద్, జూన్ 02 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): వర్షాకాల సన్నద్ధత చర్యలలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌తో కలిసి కార్పొరేషన్ పరిధిలోని నీటి నిల్వలు, వరద ముప్పు ఉన్న ప్రాంతాలను సంయుక్తంగా పరిశీలించారు. మల్కం చెరువు, ఖాజాగూడ చెరువు సమీపంలోని రాష్ట్ర ఎన్నికల కమిషన్ భవనం, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ), కొండాపూర్‌లో హర్షా టయోటా షోరూమ్ సమీప ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి జోన్ల జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు. వర్షపు నీటి పారుదల వ్యవస్థల మెరుగుదల, నాలాల శుద్ధి, వరద నివారణ చర్యలు, నీటి నిల్వలు ఏర్పడకుండా చేపడుతున్న ప్రత్యేక పనుల పురోగతిని సమీక్షించారు. వర్షాకాలానికి ముందే అన్ని పనులను పూర్తి చేసి, సంబంధిత శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయాలని కమిషనర్ ఆదేశించారు. వర్షపు నీటి ప్రవాహానికి అడ్డంకులను తొలగించి, అత్యవసర పరిస్థితులలో వేగవంతమైన స్పందనకు చర్యలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ట్రాఫిక్ నిర్వహణ, అత్యవసర స్పందన, ప్రజా భద్రత అంశాలలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. రానున్న వర్షాకాలాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్



సత్తుపల్లి:లోకల్ గైడ్ : సత్తుపల్లి పట్టణం, బస్టాండ్ రింగ్ సెంటర్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమర వీరులకు నివాళులు అర్పించిన, రాగమయి దయానంద్ , డాక్టర్ మట్టా దయానంద్ సత్తుపల్లి పట్టణం - సత్తుపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరించిన .. రాగమయి దయానంద్ డాక్టర్ మట్టా దయానంద్ మున్సిపల్ చైర్మన్ రోహన బేగం సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలు అందరికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన .,సత్తుపల్లి నియోజకవర్గం లో, రాష్ట్రశీ లో తెలంగాణ కోసం పోరాడిన వీరులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి,రాగమయి దయానంద్ ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్,సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రోహన బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, సత్తుపల్లి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్స్ 17 మంది, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, తెలంగాణ ఉద్యమకారులు,సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్,నాయకులు పాల్గొన్నారు ..

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన..సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

### –ప్రజాకేంద్రిత పాలనతో స్మార్ట్ సైబరాబాద్ నిర్మాణమే లక్ష్యం: కమిషనర్ డాక్టర్ జి.శ్రీజన



సైబరాబాద్, జూన్ 02 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ప్రధాన కార్యాలయం లో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ జి.శ్రీజన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి సాధించిన విశిష్ట ప్రగతికి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులు, నాయకులు, ప్రజల త్యాగాలు, ఆకాంక్షలు, దూరదృష్టిని స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ..వినూత్న ఆలోచనలు, సమగ్ర అభివృద్ధి, ప్రజాకేంద్రిత పాలనతో తెలంగాణ దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో ఒకటిగా ఎదిగిందన్నారు. అభివృద్ధి, ఆత్మవిశ్వాసం, సంకల్పబలం, ప్రజా సంక్షేమానికి తెలంగాణ నేడు ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ సాధించిన విజయాలు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు స్ఫూర్తినిస్తున్నాయని, మెరుగైన పౌర సేవలు, సుస్థిర మౌలిక సదుపాయాల కల్పన, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు సంస్థ కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఇటీవల సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తన తొలి వంద రోజుల సేవలను పూర్తి చేసుకుందని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కాలంలో ప్రజల అవసరాలను అర్థం చేసుకోవడం, స్థానిక సమస్యలను గుర్తించడం, పౌర సేవలను బలోపేతం చేయడం, భవిష్యత్ అభివృద్ధికి బలమైన పునాదులు వేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రజా భాగస్వామ్యంతో కూడిన పారదర్శక, బాధ్యతాయుత పాలన ద్వారా పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన, స్మార్ట్, ప్రజాకేంద్రిత సైబరాబాద్ నిర్మాణానికి కృషి కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సమర్థవంతమైన సేవల అందజేత, సుస్థిర అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యానికి కార్పొరేషన్ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పౌరులు, ఇతర భాగస్వాముల సహకారంతో సైబరాబాద్‌ను ప్రగతిశీల తెలంగాణకు ప్రతిబింబంగా నిలిచే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శాఖాధిపతులు, అధికారులు, సిబ్బంది పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి దోహదపడిన మహనీయుల త్యాగాలు, ఆకాంక్షలు, దూరదృష్టిని స్మరించుకున్నారు. రాష్ట్రం సాధించిన విజయాలను గుర్తుచేసుకుంటూ, తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో తమ వంతు పాత్ర పోషించేందుకు పునరంకిత భావంతో ముందుకు సాగాలని సంకల్పించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తెలంగాణ ప్రజలందరికీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణ మరింత అభివృద్ధి, శాంతి, సౌభాగ్యం, విజయాలను సాధించాలని ఆకాంక్షించింది.

## కొత్తగూడెంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కే అజయ్ కుమార్ బాధ్యతల స్వీకరణ





కొత్తగూడెం : లోకల్ గైడ్ :సాధారణ బదిలీలలో భాగంగా కొట్టే అజయ్ కుమార్ మంగళవారం కొత్తగూడెం మూడవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుకు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ)గా బాధ్యతలు స్వీకరించారు. బెల్లంపల్లి నుంచి బదిలీపై వచ్చిన ఆయన బాధ్యతలు చేపట్టడంతో న్యాయవర్గాల ప్రతినిధులు, సహచరులు అభినందనలు తెలిపారు. కాగా, కొత్తగూడెం మొదటి మరియు రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులకు నర్సింగోజు అనిల్ కుమార్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. కొత్తగా బాధ్యతలు చేపట్టిన అజయ్ కుమార్ న్యాయ వ్యవస్థలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని పలువురు ఆకాంక్షించారు.

## కన్నాయిగూడెంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ములుగు జిల్లా, కన్నాయిగూడెం : లోకల్ గైడ్ :బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ఆదేశాల మేరకు, ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు, ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి పిలుపు మేరకు కన్నాయిగూడెం మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు సుబ్బల సమ్మయ్య, సీనియర్ నాయకులు కావిరి చిన్నికృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం తెలంగాణ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల అనుబంధ సంఘాల ప్రతినిధులు, మాజీ ఎంపీటీసీలు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు, తెలంగాణ అభిమానులు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకుంటూ, రాష్ట్ర అభివృద్ధిలో తెలంగాణ ప్రజల పాత్రను కొనియాడారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



## మాగనూర్ ఎంపీడీఓ గా కల్యాణి బాధ్యతల స్వీకరణ

నారాయణపేట జూన్ 2:మాగనూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కళ్యాణి మంగళవారం బాధ్యతలు చేపటారు.ఆమె నల్గొండ జిల్లా పెద్ద ఊర మండలం నుండి నారాయణ పేట జిల్లా మాగనూరు మండల అభివృద్ధి అధికారిగా వచ్చారు.

## మాగనూర్ లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



నారాయణపేట జూన్ 2:మాగనూరు మండల కేంద్రం లో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవము ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ దగ్గర సర్పంచ్ జనార్ధనమ్మ, రెవిన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ అబ్దుల్ రహమాన్,మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ శ్రీనివాస్, ఐకేపీ కార్యాలయం దగ్గర రైతు వేదిక దగ్గర ఏఈఓ పవన్ కుమార్ వివిధ ప్రభుత్వ కార్యాలయయ లో జాతీయ జెండా నూ ఆవిష్కరణ చేశారు, ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ ఆనంద్ గౌడ్, మాజీ సర్పంచ్ రాజు, నాయకులు ముష్టి లక్ష్మన్న, వాకిటి శ్రీనివాస్ వివిధ శాఖ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు,

## సేవా పతకాలు పొందిన పోలీసులను అభినందించిన ఎస్పీవినీత్

నారాయణపేట జూన్ 2:తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తెలంగాణ సేవా పతకాలలో నారాయణపేట జిల్లా పోలీసు శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు.ఈ సందర్భంగా పతకాలకు ఎంపికైన పోలీసు అధికా రులు, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ, ప్రజలకు అందిం చిన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పతకా లను ప్రదానం చేయడం సంతోషకరమని పేర్కొన్నా రు.పతకాలకు ఎంపికైన వారిలో కోస్గిసి ఐ సైదులు,కృష్ణ ఎ ఎస్సై ఏ.బి. సురేందర్ బాబు,ఉట్కూర్ ఏ ఎస్సై ఎం. సాయిబాబా, ధన్వాడ ఎ ఎస్సై ఎం.డి. ముస్తాక్ అలీ, ఏ ఆర్ ఎచ్ సి డి. మురలీధర్, ఎ ఆర్ ఇచ్సిఎం. వెంకటేశ్వర్లు,ఉట్కూర్ ఎచ్ సి కె. బాలరాజ్, ఎ ఆర్ ఎచ్ సి ఎం.డి. లయిక్ అహ్మద్ ఉన్నారు.వీరందరూ భవిష్య త్తులో మరింత ఉత్తమ సేవలు అందిస్తూ పోలీసు శాఖకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు. పోలీసు శాఖలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచే ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం, పోలీసు శాఖ నుండి తగిన గుర్తింపు అందిస్తోందని తెలిపారు

# ప్రజల కోసం నిరంతరం పోరాడే నాయకుడు

-రాబోయే సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థిగా ఎండి ఇలియాస్



శేరిలింగంపల్లి, జూన్ 02 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మియాపూర్ డివిజన్‌లో ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగే నాయకుడిగా కాంగ్రెస్ నాయకుడు ఎండి ఇలియాస్ గుర్తింపు పొందుతున్నారు. "ఆపద వస్తే అన్నా అంటే నేనున్నాను" అనే నమ్మకాన్ని ప్రజలలో కలిగిస్తూ, ప్రతి సమస్యను తన సమస్యగా భావించి స్పందించడం ఆయన ప్రత్యేకతగా స్థానికులు పేర్కొంటున్నారు. మియాపూర్ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధి, కాలనీలలో డ్రైనేజీ సమస్యలు, రహదారుల మరమ్మతులు, తాగునీటి సరఫరా వంటి అంశాలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తూ ప్రజల వద్ద విశ్వాసాన్ని సంపాదించుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా, ఎప్పుడైనా సంప్రదించగల వ్యక్తిగా ఎండి ఇలియాస్ పేరు తెచ్చుకున్నారు. అలాగే పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అభివృద్ధే లక్ష్యంగా, సేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఎండి ఇలియాస్ నాయకత్వం మియాపూర్ ప్రాంత అభివృద్ధికి మరింత తోడ్పడుతుందని పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. రాబోయే సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున కార్పొరేటర్‌గా పోటీ చేయడానికి ఎండి ఇలియాస్ సిద్ధమవుతున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న చొరవ, సేవా కార్యక్రమాలు, ప్రజలతో ఉన్న అనుబంధాన్ని గుర్తించి, ఆయనకు ప్రజలు ఆశీర్వాదం అందించి ఆదరించాలని ఎండి ఇలియాస్ కోరుతున్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ, సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమించే నాయకుడిగా ఎండి ఇలియాస్ నిలుస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రజల మద్దతు, సహకారంతో మియాపూర్‌ను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని ఎండి ఇలియాస్ తెలిపారు.

# శేరిలింగంపల్లి లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అమరవీరుల త్యాగాలతో సాధించిన తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపిద్దాం..మరబోయిన రవి యాదవ్




శేరిలింగంపల్లి, జూన్ 02 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని మసీద్‌బండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మరబోయిన రవి యాదవ్ జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం మసీద్‌బండ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తదుపరి శ్రీరామ్‌నగర్ డివిజన్ పార్టీ కార్యాలయంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కూడా మరబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు. పార్టీ నాయకులు విజయ్ రెడ్డి, కార్యకర్తలతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మరబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఎవరో ఇచ్చిన బహుమతి కాదని, వేలాది మంది విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, రైతులు చేసిన ఉద్యమాలు, అమరవీరుల త్యాగాలు, కోట్లాది ప్రజల ఆకాంక్షల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని అన్నారు. ప్రతి ఉద్యమకారుడి చెమట చుక్క, ప్రతి అమరవీరుడి రక్తపు బొట్టుతో సాధించుకున్న గడ్డ తెలంగాణ అని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి తెలంగాణ వాసి బాధ్యత అని, వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా తీర్చిదిద్దడమే వారికి అందించే నిజమైన నివాళి అని అన్నారు. అలాగే తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం సాధించిన ప్రగతిని గుర్తు చేస్తూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులకు శిరసువంచి నివాళులు అర్పించారు.

# గచ్చిబౌలి లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-బీఆర్ఎస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన మాజీ కార్పొరేటర్..కొమిరిశెట్టి సాయిబాబా



శేరిలింగంపల్లి, జూన్ 02 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అనేక త్యాగాలు, ఉద్యమాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొన్న ఉద్యమకారుల సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాలలో గణనీయమైన పురోగతి సాధించిందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలను సాకారం చేసుకోవడం ప్రతి తెలంగాణ బిడ్డ బాధ్యత అని తెలిపారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఒకరికి ఒకరు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాగం జంగయ్య యాదవ్, రాగం హరిశంకర్ యాదవ్, రమేష్ గౌడ్, అంజమ్మ, రాజు ముదిరాజ్, చెన్నంరాజు, సామ్లెట్ శ్రీనివాస్, బిక్షపతి, యాదగిరి, కృష్ణారావు, లక్ష్మణరావు, తహేర్, బురాన్, హలీం, లియాకత్, వెంకట్ రెడ్డి, నారాయణ, సురేష్, బాలమణి, మాధవి, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కానుక-రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



సత్తుపల్లి, జూన్ 02 ::లోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభసందర్భాన్ని పురస్కరించుకుని సత్తుపల్లి నియోజకవర్గంలో నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా మరో అడుగు పడింది. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. ?ఈ రెండో విడత లబ్ధిదారుల ఎంపికలో భాగంగా వేంసూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 7 గురు అర్హులైన నిరుపేదలను గుర్తించి, వారికి ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్ర అవతరణ దినోత్సవం నాడే ఈ పట్టాలు అందుకోవడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేసి, పారదర్శకంగా పట్టాలను అందజేశారు.కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గీతంలో వేసవి క్రీడా శిబిరం ప్రారంభం

## ఉత్సాహంగా పాల్గొంటున్న అధ్యాపకులు, సిబ్బంది పిల్లలు






.పఠాన్ చేరు, జూన్ 02 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఉద్యోగుల కుటుంబాల సంక్షేమం, పిల్లల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్లోని క్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిబిరం ప్రారంభమైంది. ఆరు నుంచి 15 సంవత్సరాల వయస్సు గల అధ్యాపకులు, సిబ్బంది పిల్లల కోసం నిర్వహిస్తున్న ఈ శిబిరంలో టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, క్రికెట్ క్రీడలలో శిక్షణ అందిస్తున్నారు. అనుభవజ్ఞులైన కోచ్‌ల పర్యవేక్షణలో జరుగుతున్న శిక్షణ ద్వారా పిల్లల్లో జట్టు స్ఫూర్తి, క్రమశిక్షణ, పట్టుదల, క్రీడాస్ఫూర్తి వంటి విలువలు పెంపొందడంతో పాటు క్రీడా నైపుణ్యాలు అభివృద్ధి చెందుతున్నాయి. శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో క్రీడలు కీలకమని నిర్వాహకులు తెలిపారు. క్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలోని ఈ కార్యక్రమం ద్వారా చురుకైన జీవనశైలిని ప్రోత్సహించడంతో పాటు గీతం కుటుంబాల మధ్య సామూహిక భావనను బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబాల సంపూర్ణ శ్రేయస్సుకు గీతం హైదరాబాద్ కట్టుబడి ఉందనే విషయాన్ని ఈ వేసవి క్రీడా శిబిరం మరోసారి చాటిచెబుతోందని తెలిపారు.

# వైరా వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,

శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు



వైరా :లోకల్ గైడ్ :ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు గారు మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చుతూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు కీలక నిర్ణయం తీసుకున్న సోనియా గాంధీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తవుతున్న ఈ సందర్భంగా రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్ .కె మౌలాలి, మోత్కూరు వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, రేచర్ల సత్యం, తోటకూర నాగేశ్వరరావు, పొ ట్టపల్లి గోపి , బానోతు మురళి ,రేచర్ల విశ్వనాథ్, అసిస్టెంట్ సెక్రటరీ వెంకటేశ్వర రావు, సూపర్వైజర్ విజయకుమార్, ప్రభుదాసు, బండ్ల వెంకటి రైతులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు. జై తెలంగాణ నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.

# తెలంగాణ అభివృద్ధిలో పోలీసుల పాత్ర కీలకం: సైబరాబాద్ సీపీ డాక్టర్.ఎం. రమేష్

-అభివృద్ధి, భద్రతలో తెలంగాణ పోలీసులు దేశానికి ఆదర్శం



సైబరాబాద్, జూన్ 02 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి 12 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ నేడు అభివృద్ధి, ఆవిష్కరణలు, సంక్షేమ కార్యక్రమాలలో దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి శాంతిభద్రతలు, ప్రజల భద్రత అత్యంత కీలకమని, పెట్టుబడులను ఆకర్షించడంలో పోలీసుల పాత్ర ప్రధానమని పేర్కొన్నారు. సైబరాబాద్ దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో ఒకటిగా ఎదిగిందని, ఐటీ, బ్యాంకింగ్, ఫైనాన్స్, తయారీ రంగాలు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, విమానాశ్రయం, మెట్రో రైలు, ఫ్లైఓవర్లు తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయని తెలిపారు. తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు. అనంతరం విధి నిర్వహణలో విశిష్ట ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు, సిబ్బందికి మహోన్నత సేవా పతకాలు, ఉత్తమ సేవా పతకాలు, సేవా పతకాలను ప్రదానం చేశారు. మహోన్నత సేవా పతకాలకు అదనపు డీసీపీ ఎస్.రవికుమార్, రిజర్వ్ ఎస్ఐ జి.అశోక్ ఎంపిక కాగా, ఉత్తమ సేవా పతకాలకు ఎస్ఐలు కె.శ్రీనివాస్, ఎస్. రాంబాబు, మహ్మద్ హాజీ మియా, ఏఆర్ఎస్ఐ కృష్ణ నరేడ్ల, ఏఎస్ఐ వి.వెంకట సూర్యనారాయణ రాజు ఎంపికయ్యారు. అదేవిధంగా సేవా పతకాలకు మరో 37 మంది అధికారులు, సిబ్బంది ఎంపికయ్యారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ జిల్లా మహిళా మండలుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి షహీన్ అఫ్రోజ్ ఆధ్వర్యంలోని వృద్ధాశ్రమం, అనాథాశ్రమానికి చెందిన 28 మంది చిన్నారులు, సిబ్బంది వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు సీపీ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్.కోటి రెడ్డి, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, శేరిలింగంపల్లి డీసీపీ సి.హెచ్.శ్రీనివాస్, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్. సుధీంద్ర, డబ్ల్యూ అండ్ సీఎస్డబ్ల్యూ డీసీపీ సృజన కరణం, సైబర్ క్రైమ్స్ డీసీపీ టి.సాయి మనోహర్, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ఉన్నతాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఓంకార్ నగర్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-అమరవీరుల ఆశయ సాధనకు కట్టుబడి పనిచేయాలి..ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్



శేరిలింగంపల్లి, జూన్ 02 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్క రించుకుని ఉమ్మడి మియాపూర్ డివిజన్ పరిధిలోని ఓంకార్ నగర్‌లో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ఉద్యమ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ మాణిక్ రావు, సీనియర్ నాయకులు మనోహర్, గణేష్ ముదిరాజ్, విజేందర్ సింగ్, రత్న కుమార్, కుమారస్వామి, పరనంది నాగులు, రాజేష్ గౌడ్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బసవ శివ, మహిళా నాయకురాళ్లు లక్ష్మి, సుగుణ, నరసమ్మతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



తొర్రూర్ (లోకల్ గైడ్ )తొర్రూరు పట్టణంలోని 10వ వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేష్ బాబాయ్ ముద్దసాని సోమేశ్వర్ ఇటీవల మృతి చెందగా,మంగళవారం రోజు నివాసానికి వెళ్లి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి నివాళులర్పించిన వారు



కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పారు.అనంతరం తొర్రూరు మండలం కంటాయపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు మోకాటి వెంకన్న అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని వారు పేర్కొన్నారు.

# పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం...



లోకల్ గైడ్' ఖమ్మం'పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలుతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఖమ్మం పోలీస్ పరేడ్



గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఉప ముఖ్యమంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అడిషనల్ డీసీపీ అడ్మిన్‌రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం, పోలీస్ హెడ్ క్వాటర్స్ లో అడిషనల్ డీసీపీ కుమారస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీస్, హోంగార్డు, మినిస్ట్రీయల్ స్టాఫ్ సిబ్బందికి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# మియాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-ఎమ్మెల్యే అరేకపూడి గాంధీతో కలిసి పాల్గొన్న మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి, జూన్ 02 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ పాల్గొని, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, యువ నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరించుకున్నారు. అనంతరం రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ సలహాదారులు హనుమంతరావు



కామారెడ్డి జిల్లా (లోకల్ గైడ్) జూన్ 2అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన ప్రభుత్వ సలహాదారులు, జిల్లా కలెక్టర్‌తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ప్రభుత్వ సలహాదారులు (బీసీ సంక్షేమ శాఖ) హనుమంతరావు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అమర వీరులకు నివాళులర్పించారు.అనంతరం ఐడీఓసీలో ఏర్పాటు చేసిన రాష్ట్ర అవతరణ దినోత్సవ ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారులు పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరుల ఆశయాల సాధనే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు సాధించిన ప్రగతిని వివరించారు.రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రభుత్వ సలహాదారులు హనుమంతరావు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మెమెంటోలు అందజేసి అభినందించారు.అంతర్జాతీయ యోగా పోటీలలో ప్రతిభ కనబరిచిన యోగా విద్యార్థులకు రూ.50 వేల నగదు ప్రోత్సాహకం, జ్ఞాపికలను అందజేశారు. అలాగే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఏడుగురు లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్‌ను ప్రభుత్వ సలహాదారులు, జిల్లా కలెక్టర్ సందర్శించి శాఖల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, చీఫ్ గిరి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు,, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేట బిజెపి కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ ఉత్సవాలు

తెలంగాణ అభివృద్ధికి కేంద్రం పెద్దపీట

బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ



నారాయణపేట జూన్ 2: నారాయణపేట జిల్లా కేంద్రం లోని బిజెపి కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ పతాకాని ఆవిష్కరించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర బిజెపి సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ మాట్లాడుతూ ఎందరో త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు.తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు .కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధికి పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. ఆత్మనిర్భ భారత్ కింద పల్లెల ప్రగతికి గ్రామ పంచాయతీ లకు నేరుగా నిధులు అందించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించిందని అన్నారు.ఎస్ టి పి కింద మురుగునీటి శుద్ధి కోసం 3వేల 975 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు.అలాగే 2 టైర్ నగరాల అభివృద్ధికి 1,420 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. ట్రైబల్ ఆర్ ఉత్తర భాగానికి కేంద్రం పచ్చ జెండా ఊపింద ని161 కిలో మీటర్ల 6 లైన్లు రోడ్డుకు టెండర్లు పిలిచిందని తెలిపారు.అలాగే హైదరాబా ద్ మెట్రో ఫేజ్ 2 కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని నిర్మాణ వ్యయంలో 50 శాతం కేంద్రం భరిస్తుందని కేంద్రం ప్రకటించిందని అన్నారు. తెలంగాం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.ఎన్నికల్లో ఎలాంటి హామీలు ఇవ్వక పోయినా తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కృషి చేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే.రతంగ్ పాండురెడ్డి,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్,మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల జి ఆర్ రెడ్డి,కౌన్సిలర్ల ప్రభాకర్,రాఘవేంద్ర,ఆపిరెడ్డిపల్లి రాము, లక్ష్మప్ప, నాగమ్మ సౌజన్య,కల్పన, అంబిక మాజీ కౌన్సిలర్ల జిల్లా,పట్టణ,మండల నాయకులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలు



నారాయణపేట జూన్ 2 నారాయణపేట జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా, బి.ఆర్.ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం ఎస్. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, నారాయ ణపేట జిల్లాలోని పత్రికా,మీడియా మిత్రులకు పార్టీ తరపున ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించడం జరిగిందని తెలిపారు.ప్రతి సంవత్సరం దీనిని రెన్యూవల్ చేస్తూ మీడియా మిత్రులకు వారి కుటుంబ సభ్యులకు పార్టీ భరోసా కల్పి స్తోందనితెలిపారు.బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమంసన్నాహక సమావేశంనిర్వహించనున్నామని వెల్లడించారుఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఉప ముఖ్యమంత్రి మాజీ హోం మంత్రి మహమూద్ అలీ, అలాగే నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ సాగర్ విచ్చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, మాజీ ప్రస్తుత సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, సోషల్ మీడియా వారియర్స్, యూత్, బిఎల్ఏలు, ముఖ్య నాయకులు, మండల కోఆర్డినేటర్లు అందరూ ఈ సమావేశానికి హాజరు కావాలని కోరారు.

# పేట కలెక్టరేట్ లో అట్టహాసం గా రాష్ట్ర ఆవిర్భావ దినోత్స వ వేడుకలు




నారాయణపేట జూన్ 2:నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అట్టహా సంగా జరిగాయి. ఈ కార్యక్ర మానికి రాష్ట్ర పశువశం వర్ధక, పాడి పరిశ్రమ అభి వృద్ధి, మత్స్య , క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరై తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ పతకాన్ని ఆవిష్కరించి సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీఆర్వో రాజేశ్వరి, అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, ఎస్ డీ సీ రాజేందర్ గౌడ్, ఆర్డీవో రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి,జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మెన్ ఆలుగడ్డ కాంత్ కుమార్ ,కలెక్టరేట్ ఏ వో, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ వేడుకలు



నారాయణపేట జూన్ 2:.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని నారాయణపేట జిల్లా పోలీస్ ప్రధాన కార్యా లయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం అనేక మంది మహనీయుల త్యాగాలు, ఉద్యమాల ఫలితంగా ఏర్పడిందని, రాష్ట్ర అభివృద్ధిలో శాంతిభద్రతలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అన్ని రంగాల్లో తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందిందని, ముఖ్యంగా పోలీస్ శాఖలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన వాహనాలు, సౌకర్యాలతో తెలంగాణ పోలీస్ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.పోలీసులు తమ విధులను వృత్తి దైవంగా భావించి క్రమశిక్షణతో నిర్వహించాల ని, సంఘ విద్రోహ శక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూనే సాధారణ ప్రజలకు భరోసా కల్పించాలని సూచించారు. ప్రజలందరికీ ఎలాంటి వివక్ష లేకుండా సమానమైన సేవలు అందిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (డీఏఆర్) ఎం.డి. రియాజ్ హూల్ హక్, డీఎస్పీలు ఎన్. లింగయ్య, మహేష్, సీఐలు శివశంకర్, రామ్‌లాల్, సైదులు, ఆర్ఐ లు నరసింహ, విజయ్ భాస్కర్, ఎస్సైలు, పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యమ నేతలకు ఘన సన్మానం



నారాయణపేట జూన్ 2: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు సకల జను ల సమ్మెలో నిరంతరం పోరా డిన తెలంగాణ ఉద్యమ నాయకులు నాగురావు నామజీ ,ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజులను వేరు వేరుగా మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సంద ర్భంగా ఎస్పి బాలసుబ్రహ్మణ్యం అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువ జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. మిఠాయిలు పంపిణి చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడు తు ఎందరో వీరుల త్యాగం ఫలంతో కవు లు కళకారులు పాత్రికేయు లు ప్రతి ఒక్కరి సమిష్టి కృషి వల్లనే జాతి కుల మత బేధం లేకుండా ఉద్యమం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామనిఅన్నారు.ఈకార్యక్రమంలొ మత్స్య శాఖ జిల్లా అధ్యక్షులు కాంత్ కుమార్ మాజీ కౌన్స్ లర్ మారుతి సంగనర్సింహులు వసంత్ కిరణ్ డగె జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే మా బాధ్యత

## బి బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజేందర్ రెడ్డి



నారాయణపేట జూన్ 2: జిల్లా కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టులకు మంగళవారం ఇన్సూరెన్స్ పత్రాల పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసమాజ హితం కోసం నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ పార్టీ ఎల్లప్పుడూ అండ గా ఉంటుందని తెలిపారు. జర్నలిస్టులకు, వారి కుటుం బాలకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతోనే ప్రతి ఏటా ఇన్సూరెన్స్ రెన్యూవల్ చేయిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల ప్రతినిధులు మాట్లాడుతూ, ఎస్. రాజేందర్ రెడ్డి కేవలం ఒక నాయకుడిగానే కాకుం డా, తమ కష్టాల్లో తోడుగా నిలిచే వ్యక్తిగా ఆదుకుంటు న్నారని కొనియాడారు. ప్రత్యేకించి 2017లో రోడ్డు ప్రమాదానికి గురైనప్పుడు, తమ కుటుంబానికి అండగా నిలిచి, ఆసుపత్రి ఖర్చులను భరించి ప్రాణదానం చేసిన రాజేందర్ రెడ్డిని ఒక 'అపద్బాంధవుడు'గా అభివ ర్ణించారు. ఆ సమయంలో ఆయన చూపిన మానవ త్వం తమ కుటుంబానికి ఎప్పటికీ రుణపడి ఉంటుం దని జర్నలిస్టులు ఉద్వేగంతో తెలిపారు.రాజేందర్ రెడ్డి గారి నాయకత్వంలో జర్నలిస్టులకు గౌరవం లభిస్తోందని, గతంలో ఎమ్మె ల్యేగా ఉన్న సమయంలో కూడా ఇళ్ల స్థలాల కోసం ఆయన తీసుకున్న చొరవను జర్నలిస్టులు గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా ఆయన నాయకత్వంలో జర్నలిస్టు లకు ఇళ్ల స్థలాలు మరియు గృహవసతి కల్పన సాధ్య మవుతుందనే పూర్తి నమ్మకాన్ని వారు వ్యక్తం చేశారు. జర్నలిస్టులందరూ కలిసికట్టుగా ఉంటేనే తమ సమస్యలను సాధించుకోగ లమని, వృత్తి ధర్మాన్ని పాటి స్తూనే సంఘటితంగా ఉండా లని పిలుపునిచ్చారు.

# ఆశాజనకంగా నిజామాబాదు జిల్లా ప్రగతి

## ప్రభుత్వ సలహాదారులు పి. సుదర్శన్ రెడ్డి వెల్లడి



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 2 :తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 12





సంవత్సరాలు పూర్తి కాబడి 13వ సంవత్సరములోకి అడుగిడిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ రంగాలలో సాధించిన ప్రగతిలో భాగంగా నిజామాబాదు జిల్లా ప్రగతి ఆశాజనకంగా ఉందని ప్రభుత్వ సలహాదారులు పి. సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో పథకావిష్కర్ణ అనంతరం ఇందూర్ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిపిన మహోద్యమంలో మనమంతా భాగస్వాములం.రాష్ట్రంలోని అన్ని సామాజికవర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ సమగ్రాభివృద్ధిని సాధిస్తూ ముందుకు సాగుతున్నాం.తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ...

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బీఆర్ఎస్ నాయకుడు..పొట్ట నరేందర్ యాదవ్






శేరిలింగంపల్లి, జూన్ 02 (లోకల్ గైడ్ (ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లిలో గాంధీ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను కాలనీ వాసులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు పొట్ట నరేందర్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రగతికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎం.కృష్ణ యాదవ్, డి.శ్రీనివాస్, నిజాం, పి.రాజ్ యాదవ్, వి.సురేష్ ముదిరాజ్, ఎం.శ్రీనివాస్ యాదవ్, వి.రాజు యాదవ్, కే.ఎన్.రాములు, శంకర్, పట్లోల నరసింహ, జమ్మయ్య, రియాజ్, జి.రాజు, పండగల్ల అరుణ, జుబేదా బేగం తదితర నాయకులు, యువకులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ భవన్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూన్02(లోకల్ గైడ్ న్యూస్):డీసీసీ భవన్‌లో ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన పతాకావిష్కరణ, సీనియర్ నాయకులకు ఘన సన్మానంముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన డీసీసీ భవనంలో తెలంగాణ రాష్ట్ర 13వ అవతరణ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్.నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, పిసిసి సభ్యులు, ముఖ్య అతిథులుగా విచ్చేసి పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని శు భాకాంక్షలు తెలియజేశారు.పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించిన సీనియర్ సిటిజెన్స్, కాంగ్రెస్ సీనియర్ నాయకులను ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించి గౌరవించారు. సన్మానం పొందిన వారిలో ప్రముఖ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రావుల నరసింహ రెడ్డి, తక్కళ్ళపల్లి అశోక్ రావు, గొట్టిముక్కుల రత్నాకర్ రెడ్డి, హనుమకొండ రాజేందర్, మహమూద్ అలీ, చిదిరాల సుధాకర్ రెడ్డి,నల్లతీగల ఎల్లయ్య ఉన్నారు.ఈ వేడుకల్లో టీపీసీసీ ప్రతినిధులు, వివిధ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పి ఏ సి ఎస్ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నియోజకవర్గాల ముఖ్య నాయకులు ఉమ్మడి వరంగల్ జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పాలకుర్తిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.





పాలకుర్తి (లోకల్ గైడ్ ) పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొడకండ్ల లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.



కొడకండ్ల (లోకల్ గైడ్ ) మండలం కేంద్రం లో జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొడకండ్ల మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ అమరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో సంవత్సరాలు ప్రజలు చేసిన పోరాటాలు, ఉద్యమకారుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందన్నారు. తెలంగాణ ఆవిర్భావం ప్రతి తెలంగాణ వాసికి గర్వకారణమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, రైతుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.అలాగే తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు రాష్ట్ర ఉద్యమ చరిత్రను తెలియజేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఏఎంసి చైర్పర్సన్, డైరెక్టర్స్,సొసైటీ డైరెక్టర్,టౌన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పరస్పరం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# గోదావరి పుష్కర పనుల ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 02 : గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని చేపట్టాల్సి ఉన్న పనులకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గోదావరి పుష్కరాలు-2027 ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ మంగళవారం సమీక్ష జరిపారు. దేవాదాయ, నీటి పారుదల శాఖల అధ్వర్యంలో సవరించిన ప్రతిపాదనలను బుధవారం లోగా పంపించాలని, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ తదితర శాఖల ద్వారా కూడా రెండు రోజుల్లో సమగ్ర ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా త్రివేణి సంగమ ప్రాంతమైన కందకుర్తి ప్రాంతానికి పుణ్య స్నానాలు ఆచరించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశాలు ఉన్నందున అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అవసరమైన చోట కల్వర్టులను నిర్మిస్తూ, రోడ్...

# ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో అన్ని గ్రామాలు, పట్టణ వార్డులలో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటాం

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



వికారాబాద్, లోకల్ గైడ్ +వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారము వీడియో కాన్ఫరెన్సు హాలునుండి వీడియో కాన్ఫరెన్సు లో పాల్గొన్నారు. హైదరాబాద్ నుండి ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా చేపట్టే పర్యావరణ అవగాహన కార్యక్రమాలతో పాటు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాలిక నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించారు.కలెక్టర్లను ఉద్దేశించి ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు, గ్రామ సభలు మరియు వార్డు సభలను ఉపయోగించుకొని, పంటల వైవిధ్యం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, తద్వారా రైతులు సుస్థిరమైన, లాభదాయకమైన వ్యవసాయ పద్ధతులను అవలంబించేలా చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. వర్షాకాలానికి ముందు మరియు వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలతో సహా, వర్షాకాల సన్నద్ధతా చర్యలపై కూడా అవగాహన కల్పించాలన్నారు. పారిశుధ్యం మరియు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను చెబుతూ, నీరు నిలిచిపోకుండా నివారించడంపై దృష్టి సారించాలని ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటే కార్యక్రమాలను ప్రోత్సహించడం, ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలపై అవగాహన కల్పించడం, పరిశుభ్రత మరియు పర్యావరణ సుస్థిరతను కాపాడటంలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడం జరగాలని తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాలిక కార్యక్రమం కింద ఇప్పటికే అమలులో ఉన్న నేపథ్య వారోత్సవాలకు అదనంగా గ్రామ సభలు, వార్డు సభల ద్వారా ఈ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. సమర్థవంతమైన ప్రచారం మరియు గరిష్ట ప్రజా భాగస్వామ్యం కోసం అన్ని శాఖల ప్రయత్నాలను సమన్వయం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న ప్రత్యేక విస్తృత పునర్విమర్శ (ూ×=)పై అవగాహన కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, ఓటర్ల జాబితా నవీకరణ కార్యక్రమాలలో పాల్గొనడం యొక్క ప్రాముఖ్యత గురించి పౌరులకు తెలియజేయాలని ఆయన జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.సామాజిక భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ, ప్రభుత్వ కార్యక్రమాలు మరియు అవగాహన ప్రచారాలు ప్రతి ఇంటికీ చేరేలా గ్రామ సభలు మరియు వార్డు సభల నిర్వహణలో ప్రజా ప్రతినిధులు, స్వయం సహాయక బృందాల (ఎస్‌హెచ్‌జి) సభ్యులు, సామాజిక నాయకులు చురుకుగా భాగస్వాములను చేయాలని సి ఎస్ కలెక్టర్లను ఆదేశించారు.డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి.వి. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఆనంద్, జిల్లా స్థాయిలో పోలీస్ శాఖ మరియు ఇతర ప్రభుత్వ శాఖల మధ్య సన్నిహిత సమన్వయం ఆవశ్యకతను చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాల విజయవంతమైన అమలుకు మరియు ప్రజా సంబంధిత కార్యకలాపాలు సజావుగా సాగేలా చూడటానికి, శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు.వీడియో కాన్ఫరెన్సు అనంతరం కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో గ్రామా సభలు మరియు వార్డు సభలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్దం చేసుకోవాలని, గ్రామ సభలు మరియు వార్డు సభలను ఏర్పాటు చేయాలనీ ,గ్రామా సభలు, మండల అధికారులను నియమించాలని , గ్రామ సభల నిర్వహణ లో వ్యవసాయం, విపత్తుల నిర్వహణ, గ్రామం లో జరిగే కార్యక్రమాల పై అందరికి అవగాహనా కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా ఎస్ పి స్నేహ మెహర, జిల్లా అదనపు కలెక్టర్లు, ఉమా శంకర్ ప్రసాద్, వెంకటాచారి, డి ఆర్ డి ఏ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి రాజా రత్నం, మున్సిపల్ కమిషనర్ లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగల పునాదులపైనే ప్రత్యేక తెలంగాణ రాష్టం సిద్దించింది -

## బి ఆర్ ఎస్ కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్.



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): ఎందరో అమరుల త్యాగాల పునాదులపై ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిందని బి ఆర్ ఎస్ కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాటేదాన్ డివిజన్ పరిధిలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు మైలార్దేవ్ పల్లి చౌరస్తాలో జాతీయ జెండాతో పాటు, బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ "60 ఏళ్ల సుదీర్ఘ పోరాటాలు, ఎందరో విద్యార్థులు, యువకుల అమరత్వానికి ప్రతీక ఈ తెలంగాణ రాష్ట్రమన్నారు. 'నీళ్లు, నిధులు, నియామకాలు' అనే నినాదంతో సాగిన మలిదశ ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాల పునాదులపైనే స్వరాష్ట్రం సిద్ధించిందని ఆ అమరవీరుల బలిదానాలు ఎన్నటికీ మరువలేనివన్నారు. అదేవిధంగా ఉద్యమ రథసారథి, మన ప్రియతమ నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) అచంచల నాయకత్వం వల్లే తెలంగాణ కల సాకారమైందన్నారు. 'తెలంగాణ తెచ్చుడో కేసీఆర్ సచ్చుడో' అంటూ ఆయన ప్రాణాలను సైతం పణంగా పెట్టి చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష దేశ రాజధాని ఢిల్లీ పీఠాన్ని కదిలించిందని గుర్తు చేశారు. కేసీఆర్ రాజకీయ చతురత, వ్యూహాలు, అలుపెరగని పోరాటం వల్లే పార్లమెంట్‌లో బిల్లు పాసై తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని తెలిపారు. అమరవీరుల ఆశయాల సాధన కోసం, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం మనమంతా పునరంకితం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మైలర్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్ , రమేష్ ముదిరాజ్ , లక్ష్మిరాజ్ , రాము యాదవ్ , రాఘవేందర్ యాదవ్ , రాజేష్ యాదవ్ , మైసిరెడ్డి , నరేష్ , చికెన్ రాజు , అప్కో రాజు , వెంకటరమణ , సంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి , సలీమ్ , బాల్ రాజు , భాస్కర్ , రాజు , గోపాల్ నాయక్ , ఆర్ కుమార్ , గురుస్వామి , సరిత మహేష్ , సుగుణ , పద్మ , రాజ్ కుమార్ , చిరంజీవి , ప్రవీణ్ , అశోక్ , రామస్వామి , అనిల్ , రామకృష్ణ , సంతు , శివ , కృష్ణ ముదిరాజ్ , క్రాంతిలు పాల్గొన్నారు..

# గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలి.

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 02 : ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఈ నెల 4, 6, 8, 10వ తేదీలలో జిల్లా వ్యాప్తంగా గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు గ్రామ, వార్డు సభల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తో కలిసి నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ ఇలా త్రిపాఠి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు వీ.సీలో పాల్గొన్నారు. సభలను విజయవంతం చేసేందుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియకు సహకరించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రస్తుతం నిర్వహిస్తున్న పర్యావరణ వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం విజయవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వీసీ అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లాకు చెందిన సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై కీలక సూచనలు చేశారు. గ్రామ, వార్డు సభలలో ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా కృషి చేయాలని అన్నారు. సభల నిర్వహణకు నిర్ణీత షెడ్యూల్ తయారు చేసి, తదనుగుణంగా ముందుకెళ్లాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఎంఏఓలను నోడల్ అధికారులుగా నియమించి నిర్దేశిత తేదీలలో ఆయా గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్ ఆర్మూర్ భీమ్గల్ మున్సిపల్ పట్టణాలలో వార్డుల వారీగా సభలను ఏర్పాటు చేసి, ప్రభుత్వం నిర్దేశించిన అంశాలపై చర్చించాలని అన్నారు. ఈ సభల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, వర్షపు నీరు నిలువ చేయడం తదితర అంశాలపై అవగాహన కలిగించాలన్నారు. గ్రామ సభల్లోనూ రైతులకు ఆయిల్ ఫామ్, హార్టికల్చర్, ఫార్మర్ రిజిస్ట్రీ, నానో యూరియా, తదితర అంశాలపై పిపిటి ద్వారా తెలియజేయాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలోనూ కరెంటు షాక్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర అంశాల గురించి ఈ సభల్లో అవగాహన కల్పించాలన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేసి సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు, డీఆర్ఓ బి.గీత, డీఆర్డీఓ సాయన్న, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీఏఓ వీరస్వామి, సీపీఓ రతన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



( లోకల్ గైడ్ షాద్ నగర్) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ తాలూకా జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫరూఖ్‌నగర్ మండల కార్యాలయం ఎదుట ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో తొలి దశ, మలిదశ ఉద్యమకారులు, అమరవీరుల ఆశయ సాధన కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఉద్యమాభివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల త్యాగాలు, అమరవీరుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ తాలూకా జేఏసీ చైర్మన్ ఎం. జనార్ధన్, టి.జి. శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్, కన్వీనర్ నక్క బాల్‌రాజ్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ పంది వెంకట్రామిరెడ్డి, ఆర్టీసీ అర్జున్ కుమార్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ కొప్పుల మదన్ మోహన్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, బాదేపల్లి సిద్ధార్థ, కౌన్సిలర్ రాజు నాయక్, క్యాసెట్ శ్రీనివాస్, రోమియో రమేష్ తదితరులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళులర్పించారు..

# ప్రజల ఆశీర్వాదంతో శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధే లక్ష్యం

-సేవా కార్యక్రమాలతో ప్రజల మనసులు గెలుచుకుంటున్న..పొట్ట శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ బరిలోకి పొట్ట..నరేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, జూన్ 02 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సామాజిక సేవ, ప్రజా సంక్షేమం, ఉద్యమ స్ఫూర్తితో నిరంతరం ప్రజలకు అండగా నిలుస్తు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అండతో రాబోయే సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కార్పొరేటర్ అభ్యర్థిగా పొట్ట నరేందర్ యాదవ్ మీ ముందుకు వస్తూ ప్రజల ఆశీర్వాదం కోరుచున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్న ఆయన సేవా కార్యక్రమాలు స్థానికంగా విశేష ఆదరణ పొందుతున్నాయి. పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం, విద్యార్థులకు విద్యా ప్రోత్సాహకాలు కల్పించడం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య సహాయం అందించడం, వృద్ధులకు అవసరమైన సహకారం అందించడం వంటి అనేక కార్యక్రమాలను ఆయన నిర్వహిస్తున్నారు. సమాజంలో ని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ, అవసరమైన సమయంలో సహాయం చేయడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పొందారు. ఉద్యమకారుల సేవలను గుర్తిస్తూ వారికి అవార్డులు అందజేసి సన్మానించడం ద్వారా సమాజంలో సేవా భావాన్ని ప్రోత్సహిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న పలువురు ఉద్యమకారులను ఘనంగా సత్కరించి వారి సేవలను గుర్తించడం ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందారు. సామాజిక సేవలో విశిష్ట కృషి చేస్తున్న వ్యక్తులను కూడా ప్రోత్సహిస్తూ సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండే పొట్ట నరేందర్ యాదవ్ శేరిలింగంపల్లి ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. మౌలిక వసతుల అభివృద్ధి, కాలనీల సమస్యల పరిష్కారం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, మహిళల సాధికారత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. రాబోయే సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ప్రజల ఆశీర్వాదంతో కార్పొరేటర్ గా పోటీ చేసి ప్రాంత అభివృద్ధికి మరింతగా సేవ చేయాలని సంకల్పించినట్లు పొట్ట నరేందర్ యాదవ్ తెలిపారు. ఇప్పటి వరకు అందించిన ప్రేమాభిమానాలను కొనసాగిస్తూ ప్రజల సేవలో మరింత నిబద్ధతతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు, యువత, మహిళలు, పెద్దలు అందరూ తనకు ఆశీర్వాదం అందించి సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని పొట్ట నరేందర్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

## నిరుపేదలకు భరోసాగా నిలుస్తున్న వరంగల్ ఎంపీ క్యాన్సర్ బాధిత చిన్నారికి అండగా నిలిచిన ఎంపీ డా.కడియం కావ్య




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్02(లోకల్ గైడ్ న్యూస్):ప్రజల కష్టమే తన కష్టం..వైద్య సహాయం నుంచి సొంత ఇంటి కల వరకు... కుటుంబాలకు అండగా ఎంపీ కావ్య,కష్టాల్లో ఉన్న కుటుంబాలకు 'నేనున్నాను' అంటూ భరోసా ఇచ్చిన వరంగల్ ఎంపీ,మానవత్వంతో ముందుకు సాగుతున్న ప్రజా నాయకురాలు కడియం కావ్య,ప్రజల సమస్యలను కుటుంబ సభ్యుల సమస్యలుగా భావిస్తూ స్పందిస్తున్న ఎంపీ, వైద్యం, గృహం, ఉపాధి అంశాల్లో అవసరమైన వారికి అండగా నిలుస్తున్న డాక్టర్ కడియం కావ్య,ప్రజా సేవకు కొత్త అర్థం చెబుతున్న వరంగల్ ఎంపీ,కష్టాల్లో ఉన్న కుటుంబాల కన్నీరు తుడుస్తూ మనసున్న ప్రజాప్రతినిధిగా గుర్తింపు పొందుతున్న డా. కడియం కావ్య,అభివృద్ధితో పాటు మానవత్వాన్ని చాటుతున్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు,ప్రజలకు మరింత చేరువవుతున్న ఎంపీ కావ్య,నేనున్నాను అనే ఒక్క మాట కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ఎంతటి ధైర్యాన్ని ఇస్తుందో మరోసారి నిరూపించారు. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య. ప్రజల సమస్యలను కేవలం వినడమే కాకుండా వాటి పరిష్కారానికి వ్యక్తిగతంగా చొరవ తీసుకుంటూ మానవత్వంతో ముందుకు సాగుతున్న నాయకురాలిగా ఎంపీ డా.కడియం నిలుస్తున్నారు.కాళోజి కళాక్షేత్రం ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హనుమకొండకు వచ్చిన సందర్భంలో, తన తండ్రి భుజాలపై కూర్చొని నేను క్యాన్సర్ పేషెంట్‌ని... నన్ను కాపాడండి అంటూ ఫ్లకార్డు పట్టుకున్న ఆరేళ్ల బాబు ఎంపీ కడియం కావ్య దృష్టిని ఆకర్షించాడు. వెంటనే ఆ కుటుంబాన్ని పిలిపించుకుని వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు.రోజు వారి కూలీగా ఉల్లిగడ్డల వ్యాపారి వద్ద పని చేస్తూ జీవనం సాగిస్తున్న ఆ చిన్నారి తండ్రి, కుమారుడి వైద్య ఖర్చులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య చలించిపోయారు. వెంటనే స్పందించి స్వయంగా వైద్యులతో మాట్లాడి ఎల్ఓసీ ద్వారా ఆ చిన్నారికి చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. గత రెండు సంవత్సరాలుగా ప్రతి ఆరు నెలలకు ఒక్కసారి రూ.5 లక్షల చొప్పున 2 ఏళ్లుగా వైద్య సహాయం అందిస్తూ ఆ కుటుంబానికి అండగా నిలిచారు.అంతేకాకుండా, సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లో కష్టాలు పడుతున్న ఆ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో స్వయంగా మాట్లాడి ఇందిరమ్మ డబుల్ బెడ్‌రూమ్ ఇంటి మంజూరుకు కృషి చేశారు. ఎంపీ చొరవతో ఆ కుటుంబం నేడు సొంత ఇంటి కలను సాకారం చేసుకుంది.ఇదే కార్యక్రమంలో మరో నిరుపేద కుటుంబానికి కూడా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆశాకిరణంగా నిలిచారు. వృద్ధురాలైన తల్లికి వికలాంగుడైన కుమారుడు ఉండటంతో జీవనం దుర్భరంగా మారింది. అద్దె చెల్లించే పరిస్థితి కూడా లేక, ఎలాంటి ఆధారం లేక ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబం గురించి తెలుసుకున్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వారి సమస్యను తన సమస్యగా భావించి ముందుకు వచ్చారు. స్థానిక ఎమ్మెల్యే తో మాట్లాడి ఇందిరమ్మ డబుల్ బెడ్‌రూమ్ ఇంటి మంజూరుకు కృషి చేసి మంగళవారం రోజున వారికి ఇంటి పట్టా అందేలా చేశారు. నేడు హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్లు, 2బీఎఖ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లబ్ధిదారులకు ఇల్లు మంజూరు పట్టాలను అందజేశారు. ప్రజల బాధలను కేవలం ఫిర్యాదులుగా కాకుండా కుటుంబ సభ్యుల సమస్యలుగా భావిస్తూ స్పందించడం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రత్యేకతగా నిలుస్తున్నారు. వైద్యం, విద్య, గృహం, ఉపాధి వంటి అంశాల్లో అవసరమైన వారికి అండగా నిలుస్తూ, ప్రజా సేవకు కొత్త అర్థం చెబుతున్నారు.నాయకత్వం అంటే కేవలం అభివృద్ధి పనులు ప్రారంభించడం మాత్రమే కాదు, కష్టాల్లో ఉన్న ఒక కుటుంబం కన్నీరు తుడవడం కూడా అని తన కార్యాచరణ ద్వారా నిరూపిస్తున్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పార్లమెంట్ ప్రజలకు మనసున్న ప్రజాప్రతినిధిగా మరింత చేరువవుతున్నారు.

# సకల జనుల సంక్షేమానికి కాంగ్రేస్ ప్రభుత్వం కృషి

---- మహా లక్ష్మి పథకం మహిళల కు వరం..
--- విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మైన మార్పు...
--- ప్రతి రేషన్ కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ.
--- రేవంత్ పాలనలో ఇందిరమ్మ ఇళ్ల సహాకారం...
---- అంబరాన్ని తాకిన తెలంగాణ రాష్ట్ర దినోత్సవ సంబురాలు.
--- ఆకట్టుకున్న విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు..



--- వనపర్తి కలెక్టరేట్ ల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన చీఫ్ విఫ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి : వనపర్తి లోకల్ గ్రేడ్ జూన్ 2: (అంబటి స్వామి ప్రతినిధి ) రాష్ట్రంలో సృష్టిస్తున్న సంపదను సమానత్వం, సామజిక న్యాయం ప్రాతిపదికగా ప్రజలందరికీ పంపిణీ జరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తూ, సకలజనుల సంక్షేమానికి పాటుపడుతున్నదని చీఫ్ విప్, తెలంగాణ శాసనమండలి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.. జూన్ 2, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం వనపర్తి జిల్లాలోని ఐ.డి.ఓ.సి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ వేడుకలకు పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అంతకుముందు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యఅతిథి పోలీస్ శాఖ ద్వారా ఇచ్చిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సృష్టిస్తున్న సంపదను సమానత్వం, సామజిక న్యాయం ప్రాతిపదికగా ప్రజలందరికీ పంపిణీ జరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తూ, సకలజనుల సంక్షేమానికి పాటుపడుతున్నదన్నారు. ప్రణాళికాబద్ధమైన విధానాలు, ఆర్థిక క్రమ శిక్షణ, అందరి సహకారంతో అన్ని రంగాలలో ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు.

### ---- మహాలక్ష్మి పథకం మహిళలకు వరం ...

ఈ ప్రభుత్వం ప్రతి మహిళలను మహాలక్ష్మిగా చేయాలనే సంకల్పంతో మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. జిల్లాలో ఇప్పటివరకు 3 కోట్ల 48 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారు. ఇందుకు గాను రూ.146.24 కోట్లను ప్రభుత్వం భరించిందన్నారు.

మహిళా శక్తి పథకము కింద మండల మహిళా సమాఖ్యల ద్వారా 12 ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి ఆ సంస్థ కే అద్దెకు ఇవ్వడం జరిగిందన్నారు. వీటి ద్వారా ప్రతి మండల మహిళా సమాఖ్యకు నెలకు దాదాపుగా 69 వేల చొప్పున మొత్తం రూ.8 లక్షల 33 వేలు ఆదాయం వారికి లభిస్తుందని తెలిపారు.

### ----రూ. 500లకే వంటగ్యాస్ సరఫరా...

నానాటికీ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల ప్రభావం పేద ప్రజల పై పడరాదన్న సంకల్పంతో మహాలక్ష్మి పథకం కింద కేవలం రూ.500 కే వంటగ్యాస్ సరఫరా చేసే కార్యక్రమాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. జిల్లాలో 85 వేల మందికి 3,71,068 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగింది. దీనికి గాను ప్రభుత్వం 11 కోట్ల 5 లక్షల వ్యయం అందించింది అన్నారు.

### ---- మహిళల శక్తిగా మహిళా శక్తి పథకం...

ఈ పథకము ద్వారా జిల్లాలోని మహిళా సంఘాలను బలోపేతం చేయుటకు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపట్టింది. జిల్లాలోని అమరచింత, వనపర్తి మండలాల లో మరియు జిల్లా మహిళా సమాఖ్యలకు "కుసుమ్ ప్రాజెక్టు" ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ల నిర్మాణం కొరకు రూ.60 లక్షలు మంజూరు కావడం జరిగిందన్నారు. జిల్లాలో మహిళా సంఘాల ద్వారా కొత్తకోట మండలం మిరాస్ పల్లి గ్రామములో 1 ఎకరం స్థలంలో బీసీ ఎల్ కంపెనీ ఒప్పందంతో రూ.2కోట్లతో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి మహిళా సంఘ సభ్యురాలికి ఒక నాణ్యమైన చీర అందించే ఉద్దేశంతో వనపర్తి జిల్లాలోని 1,27,715 మంది మహిళా సంఘ సభ్యులకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మహిళా జిల్లా సమాఖ్య భవన నిర్మాణం కొరకు 5కోట్ల రూపాయల నిధులు మంజూరై పనులు వేగంగా కొనసాగుచున్నవని తెలిపారు.

### ----పేదలకు ఆరోగ్యదాయనిగా మారిన రాజీవ్ ఆరోగ్యశ్రీ :

"అందరికీ ఆరోగ్యం" సాధించాలనే లక్ష్యంతో, రేషన్ కార్డు కలిగిన ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించడం జరుగుతుంది. గతంలో ఉన్న వైద్య చికిత్సల ఖర్చు పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షల కు పెంచి ఈ ప్రభుత్వం చెల్లించటం జరుగుతుంది. వనపర్తి జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 10,536 మంది రూ.32.14 కోట్ల విలువైన వైద్య సేవలను వినియోగించుకున్నారన్నారు.

### ----ఇందిరమ్మ ఇళ్ళు పథకం...

నిరుపేదల సొంత ఇంటి కల నిజం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళ పథకాన్ని అమలుపరుస్తోంది. అర్హులైన ప్రతి కుటుంబానికి స్వంత స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుంది. ఇప్పటివరకు జిల్లాలో 5,970 ఇండ్లను మంజూరు చేయగా, దీంట్లో 86 % గృహాల నిర్మాణం చేపట్టగా, ఇప్పటివరకు 1, 063 గృహాల నిర్మాణ పనులు




పూర్తయి ఇదివరకు ఇల్లు లేని నిరుపేదలు యజమానులుగా మారారని చెప్పడానికి సంతోషిస్తున్నాను. దీనికి గాను ఈ పథకం కింద ఇప్పటివరకు మన జిల్లాలో రూ.125 కోట్ల 19 లక్షలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా 2వ విడతలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి కొత్తగా 2వేల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు.

### ---- గృహజ్యోతి పథకం :

ఈ పథకం క్రింద రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల లోపు విద్యుత్ ను వినియోగించుకొనుటకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తోంది. జిల్లాలో ఇప్పటి వరకు 84,906 కుటుంబాలు రూ.51.98 కోట్ల లబ్ధిపొందారన్నారు.

### ---- సన్నరకం ధాన్యం కు మద్దతు ధర :

సన్నరకం వరికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 చొప్పున ధాన్యం సరఫరా చేసిన 57,954 మంది రైతుల ఖాతాలలో రూ.124 కోట్ల 83 లక్షలు జమ చేయడం జరిగిందన్నారు. పేదలకు కడుపు నిండా అన్నం పెట్టడానికి ప్రతి రేషన్ కార్డ్ దారునికి సన్న బియ్యం అందించే ఉద్దేశంతో వనపర్తి జిల్లాలో 1,82,262 రేషన్ కార్డుల ద్వారా సన్న రకం బియ్యం పంపిణీ చేయడం జరుగుచున్నదన్నారు. జిల్లా లో 25,167 కొత్త రేషన్ కార్డుల తో పాటు 1 లక్ష 57 మంది అదనపు కుటుంబ సభ్యులను కూడా ఇదివరకే ఉన్న కార్డులలో చేర్చడం జరిగింది.

### ---- భూ భారతి చట్టం :

రైతుల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనే దృఢ సంకల్పంతో ఈ ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. జిల్లాలో ఇప్పటివరకు 3,344 దరఖాస్తులను స్వీకరించగా 2148 దరఖాస్తులను పరిష్కరించడం జరిగింది మిగిలిన దరఖాస్తులు పురోగతిలో ఉన్నాయన్నారు. జిల్లాలోని రేవల్లి, ఏదుల మరియు శ్రీరంగాపూర్ మండలాలలో కొత్త తహాశీల్దార్ కార్యాలయాలను రూ.96 లక్షల నిధులతో నిర్మించి ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా చిన్నంబావి తహాశీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.

### --- వైద్య మరియు ఆరోగ్య శాఖ :

వనపర్తి జిల్లాలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా మౌలిక సదుపాయాలు కల్పించడం వలన ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు పెరగడం జరిగిందన్నారు. దీని ద్వారా ప్రజలలో ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకం పెరిగిందని చెప్పారు. సరికొత్త వనపర్తి జిల్లా హాస్పిటల్ నిర్మాణం కొరకు రూ.203 కోట్ల 95 లక్షలు మరియు రూ.11 కోట్ల 20 లక్షలు అంచనా వ్యయంతో పెబ్బేర్ లో, రూ.22 కోట్ల అంచనా వ్యయంతో ఆత్మకూర్ లో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పనులు కొనసాగుతు న్నాయన్నారు. సమాజంలో పుట్టిన ప్రతి బిడ్డ ప్రభుత్వ పరంగా ప్రపంచంతో పోటీపడే స్థాయిలో ఎదగాలనే ఉద్దేశంతో ప్రతి నియోజికవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేయడంలో భాగంగా మన జిల్లాలో రూ.200 కోట్ల అంచనాతో నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.అనంతరం పలువురు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులను ఆయన సన్మానించారు. అనంతరం ఐ డి ఓ సి ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాల్స్ ను సందర్శించి సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా చి న్నారుల ద్వారా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా పర్యావరణ అవగాహన లో ప్రతిభ చాటిన వనపర్తి జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్, కొత్తకోట జడ్పీహెచ్ఎస్ బాలికల, పెబ్బేరు కేజీబీవీ పాఠశాలలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఎస్పీ సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, అదనపు ఎస్పీ రాజేష్ మీనా, ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి మున్సిపాలిటీ ఛైర్పర్సన్ మాధవి, జిల్లా అధికారులు, వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చివరి శ్వాసవరకు తెలంగాణ రాష్ట్రం కోసం పరితపించిన ప్రొఫెసర్ జయశంకర్ ..

--- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి .



వనపర్తి లోకల్ గైడ్ జూన్ 2:( అంబటిస్వామి ప్రతినిధి). చివరి శ్వాసవరకు తెలంగాణ రాష్ట్రం కోసం పరితపించిన ప్రొఫెసర్ జయశంకర్ సారు అని మాజీ తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం, తెలంగాణ భవన్ లో పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జాతీయ పతాకం, పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తన 16వ ఏటనే తెలంగాణ ప్రాధాన్యత వివరిస్తూ ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మకద్రోహ పార్టీగా మొదటి నుండి రామ్ మనోహర్ లోహియా,జయప్రకాష్ నారాయణ, ఎన్ టిఆర్ పునరుద్ఘాటించారు అని వారి మార్గదర్శనములో మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తన శ్వాస, ధ్యాస తెలంగాణ రాష్ట్ర సాధనగా ఉద్యమం 14ఏండ్లు అహింసహితంగా ఉద్యమం చేపట్టి రాష్ట్రాన్ని సాధించి ప్రజలలో నెలకొన్న నిరాశ, నిస్పృహలు దూరం చేసిన మాహా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన చెప్పారు. జయశంకర్ ఓడవని ముచ్చట పుస్తకం మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ స్ఫూర్తిగా తీసుకొని రాష్టాన్ని సాధించి 9ఏండ్లు సుపరిపాలన అందించారని ఆయన అన్నారు.

### --- రెండేండ్లలో ప్రజల తిరస్కారానికి గురైన కాంగ్రెస్...

మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 9ఏండ్ల సుపరిపాలన చూసిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విధ్వంస పాలన చూసి విసిగి పోయారని ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. రైతులకు రైతు భరోసా, రైతు బీమా,రైతు రుణ మాఫీ చేయకుండా యూరియా సకాలంలో పంపిణీ చేయకుండా,కరెంట్ కోతలతో సతాయించినా పంటలు పండించిన పంటలు కొనుగోలు చేయకుండా రైతుల ఉసురు తగిలి కాంగ్రెస్ పార్టీ ఆగం కాక తప్పదని, అంతేకాకుండా మహిళలకు 2500లు,తులం బంగారం , నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు,విద్యార్థులకు స్కూటీలు,కేసీఆర్ కిట్టు,గ్యాస్ సబ్సిడీ,దళిత బంధు,బి.సి.బంధు వంటి పథకాలకు మంగళం పాడారని ఆయన దుయ్యబట్టారు. ప్రజలు మళ్ళీ కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారని జయశంకర్ ఆశయాలు స్ఫూర్తిగా తీసుకొని కేసీఆర్ అడుగుజాడలలో నడుస్తూ తెలంగాణ అభివృద్ధికి కృషి చేద్దామని మాజీ మంత్రి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.'

## ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్న సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య

పేదోడి సొంత ఇంటి కలను నెరవేర్చిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సర్కార్

ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 2 : మండలంలోని రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చీమల వారి గూడెం లోనీ నల్లబోతు రవి వందన దంపతులు కొత్తగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన స్థానిక సర్పంచ్ , పాలకవర్గ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య , పంచాయతి కార్యదర్శి రవికుమార్. ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య మాట్లాడుతూ పేదోడి సొంతింటి కల నెరవేర్చిన తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి , స్థానిక శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ లా నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రెవేశపెట్టినటువంటి ఇందిరమ్మ ఇల్లు రేగుల గూడెం, చీమల వారి గూడెం , రొట్టె మాకురేవులో ఇందిరమ్మ గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని గృహప్రవేశలన్నీ కూడా గృహప్రవేశం చేయించడం జరిగింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశానుసారం సామూహిక గృహప్రవేశాలు చేయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు , గ్రామ పెద్దలు, సర్పంచ్ వీసాం మూతి వీరాస్వామి, ఉపసర్పంచ్ ఆవుల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య , బుర్ర స్వామి , మధ్యబోయిన కోటయ్య , వెంకట నరసయ్య , కృష్ణ, సర్వయ , రాణి , శ్రీ లత, కళావతి , నరసింహారావు, సైదులు , గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని గృహప్రవేశాలు చేయడం జరిగింది.

## టెన్త్ క్లాస్ ప్రతిభవంతులకు సర్పంచ్ హిరలాల్ సన్మానం

ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 2 : భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ నుండి వివిధ ప్రభుత్వ , ప్రెవేట్ పాఠశాలలో చదివి ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులు ను భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఘనంగా సన్మానించడం జరిగింది . భాగ్యనగర్ తండా గ్రామం నుండి తెలంగాణ గురుకుల పాఠశాలలో చదివి ఉన్నత మార్కులు సాధించిన బానోత్ సంకీర్తన తండ్రి హరిదాస్ (545) మార్కులు , ఆశ్రమ పాఠశాల రొంపేడ్ లో చదివిన దారావత్ ప్రియాంక తండ్రి హనుమా (512) , లను సన్మానం చేశారు. ఉన్నత చదువులు చదివి తల్లితండ్రులకలల్ని నిజీ చేయడం తో, అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని సర్పంచ్ హిరలాల్ ఈ సందర్బంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ , పంచాయతీ పాలకవర్గ సభ్యులు , సిబ్బంది , అంగన్వాడీ , ఆశ , పిల్లల తల్లితండ్రులు పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మృతి చెందిన గ్రామపంచాయతీ ఉద్యోగి కుటుంబానికి అండగా గుగులోత్ సంతోష్

20 ఏళ్ల సేవలకు గుర్తింపుగా రూ.5 వేలు ఆర్థిక సహాయం

ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 2 : దుబ్బ తండ గ్రామ పంచాయతీ పరిధిలో మల్టీ పర్పస్ వర్కర్‌గా గత 20 సంవత్సరాలకు పైగా గ్రామ ప్రజలకు , గ్రామపంచాయతీకి విశేష సేవలు అందించిన బానోతు రమేష్ వడదెబ్బ కారణంగా అకాల మరణం చెందడం అత్యంత విషాదకరమని యువ నాయకులు గుగులోత్ సంతోష్ పేర్కొన్నారు. రమేష్ మరణంతో వారి కుటుంబం తీవ్ర విషాదంలో ఉండటంతో పాటు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, మానవతా దృక్పథంతో గుగులోత్ సంతోష్ మానవత దృక్పధం తో రూ.5,000 / రూపాయలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బానోతు రమేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ , వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జాతీయ జెండా ఆవిష్కరించిన సూపరింటెండెంట్ డా. రామచంద్రయ్య




వికారాబాద్, లోకల్ గైడ్ :వికారాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రామచంద్రయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం సమర్పించారు.డా. రామచంద్రయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఎంతో మంది అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాట ఫలితమే నేటి తెలంగాణ. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత వైద్య రంగంలో ఎంతో అభివృద్ధి సాధించాం. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే మన లక్ష్యం కావాలి" అని అన్నారు. "ఆరోగ్య తెలంగాణ" సాధనలో వైద్య సిబ్బంది పాత్ర కీలకమని, రోగులకు సేవే పరమావధిగా పనిచేయాలని డాక్టర్లు, నర్సులు, సిబ్బందికి పిలుపునిచ్చారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, డయాలసిస్ సెంటర్లు, బస్తీ దవాఖానాలు వంటి పథకాలతో వైద్య సేవలు ప్రజలకు మరింత చేరువయ్యాయని గుర్తుచేశారు.కార్యక్రమంలో ఆసుపత్రి, ఆర్ఎంఓ, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది పాల్గొని తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

# 507 ఇందిరమ్మ రెండు పడకల ఇళ్ల పంపిణీ..

లబ్ధిదారుల కళ్లలో ఆనందం చూడాలన్న నా కల నేడు నెరవేరింది: ఎమ్మెల్యే నాయిని

అర్హతే కొలమానం.. ఇళ్ల పంపిణీలో రాజకీయం లేదు: మంత్రి పొంగులేటి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్02(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని శాయంపేటలో నిర్మించిన ఇందిరమ్మ రెండు పడకల ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసే కార్యక్రమం మంగళవారం కాళోజీ కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మొత్తం 507 రెండు పడకల ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ



చేశారు. లక్కీ డ్రా విధానం ద్వారా పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు చేశారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమానికి ముందు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాయంపేటలోని రెండు పడకల ఇళ్ల సముదాయాన్ని సందర్శించి లబ్ధిదారుల ఇళ్లను ప్రారంభించారు. నిర్మాణాల నాణ్యత, మౌలిక వసతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కాళోజీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ రోజు కోసం ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్నాను. ఇల్లు కోసం ఆశగా ఎదురు చూసిన కుటుంబాల కళ్లలో ఆనందం చూడాలన్న నా కోరిక నేడు నెరవేరింది. నిరాశ్రయ కుటుంబాలకు సొంత గూడు అందించడం కంటే గొప్ప సంతృప్తి ఇంకొకటి లేదు అని అన్నారు. శాయంపేటలో నిర్మించిన ఇళ్ల స్థలాన్ని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ కుటుంబాలకు కేటాయించిందని, అనంతరం ఆ స్థలాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించారని గుర్తు చేశారు. ప్రస్తుతం అర్హులైన కుటుంబాలకు ఇళ్లను అందించడం ద్వారా వారి హక్కులను పరిరక్షించినట్లయ్యిందన్నారు. భద్రకాళి మడ అభివృద్ధి కోసం భూములు ఇచ్చిన కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందించడంతో పాటు, ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అలాగే వరదల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పోతన నగర్ భూ నిర్వాసితులకు సైతం పరిహారంగా ఇళ్లను కేటాయించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో దాదాపు 23 వేల మంది అర్హులైన గృహరహితులు ఉన్నప్పటికీ ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఇళ్ల సంఖ్య పరిమితంగా ఉండటంతో అత్యంత అర్హులను గుర్తించి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి పారదర్శకంగా ఎంపిక చేశారని వివరించారు. గతంలో ఇళ్ల కోసం సంవత్సరాల తరబడి ఎదురు చూసిన అనేక కుటుంబాలకు నేడు న్యాయం జరిగిందన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనప్పటికీ పూర్తిగా పట్టణ ప్రాంతం కావడంతో ఇంటి స్థలాల కొరత పెద్ద సవాలుగా మారిందన్నారు. ఇంటి స్థలం లేకపోవడం వల్ల అనేక మంది లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోలేకపోతున్నారని, వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి, గృహ నిర్మాణ శాఖ మంత్రి సహకారంతో ఇప్పటికే మొదటి, రెండో దశల గృహ నిర్మాణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని, నగరంలో తగిన స్థలాలను గుర్తించి త్వరలోనే మూడో దశ రెండు పడకల ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుడనున్నట్లు ప్రకటించారు. నగరంలోని ప్రతి నిరాశ్రయ కుటుంబానికి దశలవారీగా గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ విషయంలో ఎక్కడా రాజకీయాలు చేయడం లేదని, అర్హతే ఏకైక ప్రమాణమని ఎమ్మెల్యే నాయిని స్పష్టం చేశారు. ఎవరైనా ఇళ్ల పేరుతో డబ్బులు అడిగినా, తీసుకున్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో కేటాయించిన ఇళ్లను కొందరు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం ఉందని, అలాంటి వారిపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ గృహ పథకాన్ని విస్తృతంగా అమలు చేస్తున్నామన్నారు. గృహం అనేది ప్రతి కుటుంబానికి ప్రాథమిక అవసరమని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు రాష్ట్రంలోనే అత్యధికంగా నిధులు కేటాయిస్తున్నామని, రహదారులు, డ్రైనేజీలు, విద్య, వైద్యం, గృహ నిర్మాణం తదితర రంగాల్లో భారీగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని మంత్రి వివరించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ఒక్క కుటుంబం కూడా ప్రభుత్వ పథకాల నుంచి దూరం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం సందర్భంగా ఇళ్ల కేటాయింపు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా అద్దె ఇళ్లలో జీవిస్తున్న తమకు సొంత గూడు లభించడం జీవితంలో మరిచిపోలేని రోజుగా అభివర్ణించారు. సభా ప్రాంగణంలో లబ్ధిదారుల కుటుంబాలు, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జూన్ 4, 6, 8, 10 తేదీల్లో గ్రామ, వార్డు సభలు నిర్వహించాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్02(లోకల్ గైడ్ న్యూస్): గ్రామసభల ద్వారా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించే గ్రామ సభలను విజయవంతం చేయడం పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్,హనుమకొండ: గ్రామ సభల ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించే గ్రామ సభలను విజయవంతం చేయడంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు, డీజీపీ సి.వి. ఆనంద్, వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య తదితర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి , అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఇతర అధికారులతో కలిసి కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ,ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం చివరి దశకు చేరుకుందని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కార్యక్రమం ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు.జూన్ 4, 6, 8, 10 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్లలో గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రస్తుతం అమలులో ఉన్న పర్యావరణ కార్యక్రమాలకు అదనంగా ఈ సభలను నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.గ్రామ, వార్డు సభలలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై సమగ్ర వివరాలు తెలియజేయాలని సూచించారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించిన కాలువల అభివృద్ధి, సాగునీటి పనుల పురోగతిని గ్రామ సభలలో చర్చించాలని తెలిపారు.నాలుగు రోజుల వ్యవధిలో జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో గ్రామ సభలు పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించుకోవాలని అన్నారు.భారీ స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం పై కొంత వ్యతిరేక ప్రచారం జరుగుతోందని, దీనిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.గ్రామ సభలలో పంటల మార్పిడి విధానం పై వ్యవసాయ శాఖ విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, కలెక్టర్లు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎరువుల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎరువుల బుకింగ్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎరువుల నిల్వలు, డీలర్ల గోదాములపై నిరంతర తనిఖీలు నిర్వహించాలని, నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. నకిలీ విత్తనాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి జిల్లాకు విపత్తు నిర్వహణ ప్రణాళిక సిద్ధం చేయాలని, ఇందుకోసం విడుదల చేసిన నిధుల వినియోగ ధ్రువపత్రాలను వెంటనే సమర్పించాలని కలెక్టర్లను ఆదేశించారు.పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య మాట్లాడుతూ, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో మురుగు కాల్వల శుభ్రత, తాగునీటి పరిరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మొక్కల పెంపకం కార్యక్రమాలు, నీటి సంరక్షణ చర్యలు, కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణంపై గ్రామసభలలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రణాళికలను కూడా గ్రామసభల్లో వివరించాలని సూచించారు.వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్ మాట్లాడుతూ, వాతావరణ శాఖ అంచనాల ప్రకారం రాష్ట్రంలోని 21 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాల వారీగా ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి కందులు, జొన్నలు, ఉలవలు, మొక్కజొన్న, శనగలు, మినుములు, పెసర్లు, ఆయిల్‌పామ్, కూరగాయలు, పండ్ల తోటల సాగు వైపు రైతులను ప్రోత్సహించాలని సూచించారు.డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, గ్రామసభలు, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో పోలీసు శాఖ అధికారులు అన్ని శాఖలతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మహిళల భద్రత, డ్రగ్స్ నియంత్రణ, రోడ్డు భద్రత అంశాలపై గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉన్నప్పటికీ, కురిసే వర్షాలు భారీ స్థాయిలో ఉండవచ్చని, వరదలు తదితర విపత్తులను ఎదుర్కొనేందుకు జిల్లాలు ముందస్తు సన్నద్ధతతో ఉండాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ .ఈ నెల 4, 6,8,10 తేదీలలో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ లు కలుపుకొని క్లస్టర్ గా విభజించి గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ గ్రామ సభలలో రైతులకు సాగు వ్యవసాయ పద్ధతులు, వర్షాభావ పరిస్థితుల వల్ల నీటి లభ్యత అనుగుణంగా వ్యవసాయ సాగు చేసే విధానాలను గ్రామ సభలలో ప్రజలకు వివరించడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా విత్తనాలు ఎంపిక. ఎరువుల వినియోగం పై అవగాహన కల్పించడం వర్షాకాలంలో వన మహోత్సవ కార్యక్రమాలకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని పర్యావరణం గురించి, పంట మార్పిడి విధానం గురించి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేయడం జరుగుతుందని, జిల్లాలో వానాకాలంలో లోతట్టు ప్రాంతాలు గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు గ్రామ సభల్లో యాంటీ డ్రగ్స్ , పారిశుద్ధ్యం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, తాగునీరు, సీజన్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు, మున్సిపాలిటీలలో వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా ముందస్తుగా నాళా లలో చెత్తను తొలగించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం పంట అవశేషాలను కాల్చొద్దు.. పర్యావరణానికి ముప్పు అంటూ ముద్రించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అధికారులు ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి, జడ్పీ సీఈవో శేషాద్రి, డి ఆర్ డి ఓ మేన శ్రీను, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జిల్లా అగ్నిమాపక అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి విజయచంద్ర, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన అభివృద్ధికి పాటు పడదాం

- సంక్షేమ పథకాలను

అంకితభావంతో జిల్లా అభివృద్ధికి

శక్తి వంచన లేకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

రాష్ట్ర శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్: తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ పథకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి రాష్ట్ర శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరాల కాలంలో అనేక ప్రతిష్టాత్మక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. సామాజిక వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు ప్రాధాన్యత ఇస్తూ సమగ్రాభివృద్ధి సాధిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన అన్నారు.సమైక్య రాష్ట్రంలో తెలంగాణ దారుణమైన అణిచివేతకు, దోపిడీకి గురైందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తప్ప తమ తలరాతలు మారవనే వాస్తవాన్ని గ్రహించి, ఉవ్వెత్తున ఉద్యమించి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులందరికి ఈ సందర్భంగా ఆయన ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశం మరియు ప్రపంచ స్థాయిలో అగ్ర స్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్-2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాలలో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించి, కార్యాచరణ, కార్యదీక్షతో ముందుకు సాగుతుందని ఆయన అన్నారు.ప్రభుత్వం 99 రోజుల "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికను చేపట్టి మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు గ్రామీణాభివృద్ధి, ప్రజా సేవలు, సంక్షేమం మరియు మౌళిక సదుపాయాల మెరుగుదలే లక్ష్యంగా రూపొందించిన ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళు_న్నట్లు ఆయన తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, ఫైల్ క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్-అలైవ్ , సంక్షేమం, పిల్లల భద్రత, రక్షణ, మత్తుమందులకు దూరంగా ఉండడం, వ్యవసాయం, విద్య, యువత మరియు క్రీడలు, మహిళల సాధికారిత, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల ప్రధాన లక్షలతో ప్రభుత్వం పని చేస్తుందని ఆయన తెలిపారు. జనగణన భారత దేశంలో ప్రతి పది సంవత్సరములకు ఒకసారి నిర్వహించబడుతుందని, 2021లో జరగాల్సిన జనగణన కరోనా మహమ్మారి కారణంగా వాయిదా పడిందని అందువల్ల దాదాపు 16 సంవత్సరాల తరువాత 2026లో జనగణన నిర్వహించబడం జరుగుతుందని ప్రజలందరూ ఈ జనగణన కార్యక్రమంలో పాల్గొని తమ వివరాలను నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 3 లక్షల 27 వేల నివాసాలకు, 2 లక్షల 66 వేల గృహాల గణన పూర్తయ్యిందని అంటే 81.01 శాతం గణన పూర్తయిందని ఆయన తెలిపారు. జిల్లాలో మొత్తం 2 లక్షల 65 వేల ప్రజాపాలన దరఖాస్తులు అందాయని వాటిలో ఇప్పటివరకు 2 లక్షల 51 వేల దరఖాస్తుల సర్వే పూర్తయ్యిందని ఆయన తెలిపారు.గత ఏడాది జిల్లాకు కేటాయించబడిన ఇందిరమ్మ ఇండ్ల సంఖ్య 13 వేల 464 అందులో జిల్లా కలెక్టర్ ఆమోదించిన ఇందిరమ్మ లబ్దిదారులు 12 వేల 628 వీటికి అదనంగా చెంచులకు 521, భూమి కోల్పోయిన వారికీ 540, మొత్తం జిల్లాకు మంజూరు అయిన 13 వేల 689 ఇండ్లు అనిఇందులో 8 వేల 947 ఇండ్లకు ముగ్గు వేయటం జరిగిందని 7వేల 444 ఇండ్లు వివిధ నిర్మాణ దశలలో ఉన్నాయని, ఇప్పటిక వరకు ఒక వేయ్యి 240 లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ళలో గృహ ప్రవేశాలు చేయటం జరిగిందని ఆయన తెలిపారు. ఇప్పటికీ 186 కోట్ల 63 లక్షల రూపాయలను లబ్దిదారుల ఖాతాలలో జమ చేయటం జరిగిందని ఆయన అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 5 కోట్ల 68 లక్షల మంది మహిళలు ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారని దీని ద్వారా మహిళలకు 209 కోట్ల 33 లక్షల రూపాయలు లబ్ది చేకూరిందని ఆయన తెలిపారు. 500 రూపాయలకే వంట గ్యాస్ సరఫరాకు ప్రభుత్వం పది కోట్ల 43 లక్షల రూపాయల సబ్సిడీ అందించిందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా జిల్లాలో మొత్తం 1 లక్షా 45 వేల కుటుంబాలకు ఇప్పటివరకు 85 కోట్ల 87 లక్షల రూపాయల సబ్సిడీని ప్రభుత్వం అందజేసిందని ఆయన అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పటిష్ట పరిచి గతంలో ఉన్న 5 లక్షల కవరేజీని 10 లక్షల రూపాయలకు పెంచి ఈ పథకం వల్ల జిల్లాలో ఇప్పటివరకు ముప్పై ఆరు వేల 969 మంది పేదలు చికిత్సలు పొందగా ప్రభుత్వము 102 కోట్ల 77 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు.జిల్లాలో నూతనంగా 43 వేల 589 కొత్త రేషన్ కార్డులు జారీ చేసి 1 లక్షా 62 వేల యూనిట్లకు అదనపు రేషన్ మంజూరు చేసిజిల్లాలో 2 లక్షల 85 వేల ఆహార భద్రతా కార్డులలో 9 లక్షల 71 వేల యూనిట్లకుగాను ప్రతి నెలా 6 వేల 305 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుచున్నదని ఆయన అన్నారు. జిల్లాలో ఇప్పుటివరకు 1 లక్ష 13 వేల మంది రైతన్నలకు 863 కోట్ల రూపాయల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేయడం జరిగిందని ఆయన తెలిపారు.రైతు భీమా కింద ఇప్పటి వరకు 2 వేల 894 మంది రైతుల భీమా క్లెయిములు సెటిల్ చేసి, మరణించిన రైతు యొక్క నామినీ ఖాతాలో అయిదు లక్షల చొప్పున మొత్తం నూటా నలబై నాలుగు కోట్ల డెబ్బై లక్షల రూపాయలు జమచేయడం జరిగినదన్నారు. 2026-27 వానాకాలంకు సంబందిశీచి జనుములు 1100 క్వింటాళ్ళు, జీలుగ 500 క్వింటాళ్ళు 50 శాతం సబ్సీడీపై రైతులకు అందించడానికి అశీదుబాటులో వున్నాయన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో సోలార్ పవర్ ప్లాంట్ల నిర్వాహణ, పెట్రోల్ బంక్, రైస్ మిల్లుల ఏర్పాటు, ఆర్టీసీ కి అద్దె బస్సులు ఇప్పించడం, ధాన్యం కొనుగోలు చేయడంతో పాటుగా ఇందిరా శక్తి క్యాంటీన్ ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టే కాంట్రాక్టులు ఇవ్వడం జరుగుతున్నదని ఆయన తెలిపారు.మహిళలు వ్యాపారాలు చేసి ఆర్థిక స్వాలంభన సాదించడం కోసం రాష్ట్రంలో ఏడాదికి ఇరవై వేల కోట్ల వడ్డీ లేని రుణాలను డ్వాక్రా మహిళలకు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు.మహిళా సంఘాల చేత సోలార్ పవర్ ప్లాంట్ల నిర్వాహణలో భాగంగా కోట్ పల్లి మండలం బార్వాద్ గ్రామంలో 10 ఎకరాలలో సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.రైతులకు మద్దతు ధర అందించే కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 2025--26 వానాకాలంలో 16 వేల 865 మంది రైతుల నుండి 87 వేల 734 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరించబడిందని ఇందుకు సంబంధించిన 209 కోట్ల రూపాయలను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని అలాగే సన్నరకం వరి ధాన్యం సాగును ప్రోత్సహించేందుకు ప్రతి క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ ఇస్తున్న క్రమంలో మొత్తం 7 కోట్ల రూపాయలను సుమారు రెండు వేల మంది రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.2025-26 సీజన్ నందు జిల్లాలో 14 సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 7 లక్షల 91 వేల క్వింటాళ్ల పత్తిని మద్దతు ధరతో 48 వేల 643 మంది రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందన్నారు.అన్ని వర్గాల విద్యార్థులు ఒకే చోట చదువుకునే విదంగా అంతర్జాతీయ ప్రమాణాలతో జిల్లాలోని కొడంగల్, వికారాబాద్, తాండూర్, పరిగి నియోజకవర్గాలలో నాలుగు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు అయ్యాయని, ఒక్కొక్కటి రెండు వందల కోట్ల రూపాయలతో ఇరవై ఎకరాల స్థలంలో నిర్మించడానికి నిధులు మంజూరై పనులు పురోగతి లో ఉన్నాయని ఆయన తెలిపారు.కొడంగల్ నియోజకవర్గం హకీంపేటలో కొత్త మెడికల్ నర్సింగ్, ఫిజియోథెరపి కాలేజీ నిర్మాణము కొరకు 197 కోట్లు మంజూరు చేయబడి పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. హకీంపేటలో రెండు వందల కోట్ల రూపాయలతో మంజూరు అయిన వెటేర్నటి కాలేజీ నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని, కొడంగల్‌లో 430 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ప్రభుత్వం 255 కోట్లు మంజూరు చేసిందని ఆయన తెలిపారు.గోకల్ ఫసల్వాడ, బురాన్ పూర్, కొడంగల్ లలో మహాత్మా జ్యోతి రావు పూలె బి.సి. బాలుర గురుకుల పాఠశాలల నిర్మాణానికి 73 కోట్ల 45 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని పనులు పురోగతిలో ఉన్నాయని ఆయన తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలలో భాగంగా జిల్లాలో ఒక వెయ్యి 62 పాఠశాలలకు గాను 924 పాఠశాలలలో పనులు పూర్తి అయ్యాయని కొన్ని పురోగతిలో ఉన్నాయని వీటికి గాను 18 కోట్ల 80 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.జిల్లాలో 2026-27 విద్యా సంవత్సరం కు గాను ఆరు లక్షల 79 వేల 854 పాఠ్య పుస్తకాలను మరియు 85 వేల 157 మంది విద్యార్థులకు 2 జతల ఏక రూప దుస్తులు పంపిణి చేయడం జరుగుతుందని ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండే విద్యార్థులందరికీ వర్క్ బుక్స్, నోట్ బుక్స్, స్టడీమెటీరియల్ పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.మధ్యాహ్న భోజన పథకం క్రింద ఒకటవ తరగతి నుండి 10వతరగతి వరకు ఒక 1011 పాఠశాలల్లో 93 వేల 151 మంది విద్యార్థిని విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. 2025-26 సంవత్సరంలో వికారాబాద్ జిల్లా పదవ తరగతి ఫలితాల్లో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మెరుగైన ఫలితాలతో 91.24 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. భూ భారతిలో ఇప్పటివరకు వచ్చిన 27 వేల 276 దరఖాస్తులలో 20 వేల 291 దరఖాస్తులను పరిష్కరించగా, మిగిలిన దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు.?గ్రామ స్థాయిలో పరిపాలన సౌలభ్యం కోసం 135 మంది గ్రామ పాలన అధికారులను నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో 2025-26 సంవత్సరంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం క్రింద 3 వేల 2 వందల మంది లబ్దిదారులకు, ఒక్కొకరికి 1 లక్ష 116 రూపాయల చొప్పున 32 కోట్ల రూపాయలు అందచేయడం జరిగిందని తెలిపారు మిషన్ భగీరథ పథకం క్రింద జిల్లాలో ఇప్పటివరకు 1429 ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు నిర్మించి 1920 కిలోమీటర్ల పైప్ లైన్ వేసి, మొత్తం 2 లక్షల 2 వేల ఇళ్లకు నల్లాలను బిగించి ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీటిని అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.జిల్లాలో విద్యుత్ సమస్య తలెత్తకుండా 29 నూతన 33/11 కెవి సబ్ స్టేషన్లు 85 కోట్ల రూపాయల అంచనాతో మంజూరు అయ్యాయని కొన్ని పూర్తి కాగా మిగిలినవి పురోగతిలో ఉన్నాయని తెలిపారు.2023-24 నుండి ?2025-26 సంవత్సరం వరకు జిల్లాలో కొత్తగా 2653 ఎకరాల్లో రైతులు ఆయిల్ పామ్ ప్లాంటేషన్ చేశారని ఇందులో ఇప్పటివరకు 815 మంది రైతులు సబ్సిడీ లబ్ది పొందినట్లు ఆయన తెలిపారు.సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ పథకం ద్వారా పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, సుగంధ ద్రవ్యాల సాగు, ఉత్పత్తి, ఉత్పాదకత, నాణ్యత పెంచుటకు గాను 1433 ఎకరాలలో ప్లాంటేషన్ చేశారని అందులో ఇప్పటివరకు 8392 రైతులు లబ్ది పొందారని ఆయన తెలిపారు.సూక్ష్మ నీటి సేద్య పథకం ద్వారా ఎస్సీ , ఎస్టీ రైతులకు 100 శాతం, బిసి రైతులకు 90 శాతం ఇతర రైతులకు 80 శాతం రాయితీపై డ్రిప్ మరియు స్ప్రింక్లర్ లను అందిస్తున్నారని, 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 7 వేల 950 ఎకరాలలో డ్రిప్ సాగు అమలు చేయబడగా, 2705 మంది రైతులు లబ్ధి పొందారని తెలిపారు. అలాగే 2794 ఎకరాలలో స్ప్రింక్లర్ పద్ధతి అమలు చేయబడగా, 1533 మంది రైతులు లబ్ధి పొందారని ఆయన తెలిపారు.జిల్లాలోని 20 మండలాలకు సంబంధించి 1 లక్షా 66 వేల మహిళలతో 16 వేల 713 పొదుపు సంఘాలు, 651 గ్రామ సంఘాలు, 20 మండల సమాఖ్యలు, జిల్లా సమాఖ్య అద్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.బ్యాంకు లింకేజ్ నుండి 8797 స్వయం సహాయక సంఘాలకు 1513 కోట్ల రూపాయలు పంపిణి చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో ?చేయూత పెన్షన్ల ద్వారా ఒక లక్షా 6 వేల 687 మంది లబ్దిదారులకు ప్రతి నెల రెండు వేల 16 రూపాయల చొప్పున, దివ్యాంగులకు నాలుగు వేల 16 రూపాయల చొప్పున చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా జిల్లాలోని అన్ని మునిసిపాలిటీలలోని 622 మహిళ సంఘాలకు ఎనబై కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజి ఇప్పించడం జరిగిందని ఆయన అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా జిల్లాలో 157 మహిళ సంఘాల సభ్యులు రెండు కోట్ల తొంబై లక్షల రూపాయలతో వివిధ రకాల యూనిట్లు వ్యక్తిగతంగా నెలకొల్పారని ఆయన తెలిపారు.జిల్లాలో 40 డాక్టర్ స్థాయి పశు వైద్యశాలలు, 60 వెటర్నరీ సబ్ సెంటర్స్, 30 స్వయం ఉపాధిత గోపాలమిత్రలు మరియు 4 సంచార పశు వైద్యశాలలు పని చేస్తున్నాయన్నారు గత రెండేళ్లలో జిల్లాలోని రైతులకు 75 శాతం సబ్సిడీపై 30 మెట్రిక్ టన్నుల పశు గ్రాస విత్తనాలు సరఫరా చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 2025-26 సంవత్సరంకు గాను జిల్లాలోని 617 చెరువులలో ఒక కోటి 4 లక్షల చేప పిల్లలను వంద శాతం సబ్సిడితో వదలడం జరిగిందని తెలిపారు.26 కోట్లతో పరిగి 100 పడకల ఆసుపత్రి నిర్మాణం, పది కోట్ల యాభై లక్షలతో బషీరాబాద్ లో 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్, 27 కోట్లతో కొడంగల్ లో 240 పడకల ఆసుపత్రుల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. వికారాబాద్ లో 23 కోట్ల 75 లక్షలతో ఏర్పాటు చేసిన 50 పడకల క్రిటికల్ కేర్ హాస్పిటల్ ప్రారంభించుటకు సిద్ధంగా ఉందని,అనంతగిరి లో మూడు కోట్ల ఆరు లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సెంట్రల్ డ్రగ్ స్టోర్ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా వివిధ పథకముల క్రింద రెండు వేల 575 పనులకు గాను అయిదు వందల 88 కోట్ల రూపాయలు మంజూరు అయ్యి పనులు జరుగుతున్నాయని తెలిపారుకోడంగల్ నియోజకవర్గంలో కడ, ఎస్డిఎఫ్ నిధుల క్రింద 528 పనులకు గాను 543 కోట్ల రూపాయలు మంజూరు కాగా ఇప్పటి వరకు 203 పనులు 124 కోట్లరూపాయల వ్యయంతో పూర్తి అయ్యాయని మిగిలిన పనులు పురోగతిలో ఉన్నట్లు ఆయన తెలిపారు.స్వదేశ్ దర్శన ప్రాజెక్టు కింద వికారాబాద్ కు 38 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అందులో బాగంగా 213 ఎకరాలలో స్థానికులకు ఉపాధి కల్పించే విధంగా అనంతగిరి పరిసర ప్రాంతాలలో టూరిజం అభివృద్ధికి కావలసిన మౌలిక సదుపాయాల కల్పన పనులు ప్రారంభం అయ్యాయని అదేవిధంగా అనంతగిరి గుట్టను ప్రపంచ స్థాయి పర్యాటక మరియు టెంపుల్ టూరిజం ప్రాజెక్టుగా వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడానికి మెగా సంస్థతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఒప్పందం కుదిరిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.జిల్లాలో ఉన్న 1179 చెరువుల కింద మొత్తం 78 వేల ఎకరాలు ఆయకట్టు ఉందని, జిల్లాలోని అతిపెద్ద సాగునీటి ప్రాజెక్టు అయిన కోట్ పల్లి వాగు ప్రాజెక్టు ఆధునికీకరణకు 90 కోట్ల రూపాయలు మంజూరు చేయబడి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి ఆయన వెల్లడించారు. తాండూరు నియోజకవర్గంలో కాగ్నా నదిపై 43 కోట్ల 45 లక్షలతో మొత్తం 5 చెక్ డ్యాంలు మంజూరు చేయబడ్డాయని, 1470 కోట్ల రూపాయలతో నిర్మాణం జరుగుతున్న ఉద్దండపూర్ ఎడమ ప్రధాన కాలువ పనులు పురోగతిలో ఉందని ఆయన తెలిపారు. జుంటుపల్లి వాగు ప్రాజెక్టు ఆధునీకరణ, తాండూరు లోని గొల్ల చెరువు సుందరీకరణకు పనులు పురోగతిలో ఉన్నాయని ఆయన అన్నారు. నారాయణపేట జిల్లా లోని మక్తల్ నియోజకవర్గం, వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ నియోజకవర్గాల పరిధిలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించే నారాయణపేట కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులు శరవేగంగా పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యము అందించేందుకు జిల్లాలోని రహదారులను సింగిల్ లైన్ నుండి డబుల్ లైన్ మరియు డబుల్ లైన్ నుండి నాలుగు లైన్ లు చేయడానికి, వంతెనల నిర్మాణమునకు, అదనపు ఆర్ఓబి, కోర్టుల సముదాయం నిర్మాణమునకు, కాలానుగుణ పునరుద్ధరణలు, ఇతర పథకాల ద్వారా మొత్తం 63 పనులకు గాను 2 వేల 815 కోట్ల రూపాయలు మంజూరు కాగా పనులు పురోగతిలో ఉన్నట్లు ఆయన తెలిపారు.వికారాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణమునకు 235 కోట్ల రూపాయలు మంజూరు కాగా పనులు శరవేగముతో జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత ఆధారంగా వికారాబాద్ జిల్లా నందు హ్యామ్ పథకం ద్వారా మొత్తం 21 పనులకు గాను 760 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు నుంచి రాష్ట్ర అవతరణ దినోత్సవం కానుకగా రాష్ట్రంలోని ఒక కోటి 15 లక్షల కుటుంబాలన్నింటికి భరోసా ఉండాలనే ఉద్యేశంతో అయిదు లక్షల రూపాయల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభిస్తున్నదని ఆయన తెలిపారు. బడికి వెళ్ళే పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలి, ఆకలితో ఉండొద్దనే ఉద్యేశంతో ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఉదయం పూట అల్పాహార పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు అదేవిదంగా ఇంటర్ మీడియట్ విద్యార్థులకు కూడా మద్యాహ్న భోజనం అందించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో పోలీస్ శాఖ ఆద్వర్యంలో రేప్, పోక్సో, మహిళలపై జరిగే వివిధ దాడుల కేసుల్లోని బాధితులకు మానసిక, న్యాయపరమైన మరియు వైద్య సహాయం అందించడంలో వికారాబాద్ జిల్లా భరోసా కేంద్రం కీలక పాత్ర పోషిస్తోందని, బాధితులకు పునరావాసం, తక్షణ ఉపశమనం కల్పించేందుకు గాను నష్టపరిహారాన్ని అందిస్తూ వారికి అండగా నిలుస్తున్నదని ఆయన అన్నారు.మహిళల రక్షణే ధ్యేయంగాజిల్లాలో మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం మరియు ఈవ్-టీజింగ్‌ను అరికట్టడానికి 'షీ టీమ్స్' నిరంతరం నిఘా ఉంచుతున్నాయని ఇందులో భాగంగా ఇప్పటివరకు తొమ్మిది ఎఫ్ఐఆర్ కేసులు, 21 పెట్టీ కేసులు నమోదు చేయడమే కాకుండా, పట్టుబడిన 17 మందికి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి ప్రవర్తనలో మార్పు తెచ్చే ప్రయత్నం చేశారని అలాగే మహిళలు తమ హక్కులు, రక్షణ చట్టాల పట్ల అవగాహన పెంచుకునేలా జిల్లావ్యాప్తంగా 132 అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ మరియు నిందితులను త్వరగా పట్టుకోవడంలో సీసీ టీవీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని, ప్రజల భాగస్వామ్యంతో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున కెమెరాల ఏర్పాటు ప్రక్రియ సాగుతోందని ఆయన అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు, జూదాన్ని అరికట్టేందుకు, బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిపై కేసులు, నకిలీ విత్తనాల విక్రేతలపై స్పురియస్ సీడ్స్ కేసులు నమోదు చేశారని అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు గాను మోటార్ వెహికల్ యాక్ట్ కింద 26 వేల 565 కేసులు మరియు మద్యం మత్తులో వాహనాలు నడిపిన వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి భారీగా జరిమానాలు విధించడం జరిగిందని ఆయన అన్నారు.ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్ళి రాష్ట్రంలో మన జిల్లాను వివిధ రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ సమన్వయంతో ముందుకెళ్లాలని ఆయన తెలిపారు.అవతరణ దినోత్సవ సందర్భంగా వివిధ పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వివిధ శాఖల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగస్తులకు ప్రశంసా పత్రాలను స్పీకర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్పీ స్నేహమేహర, జిల్లా అదనపు కలెక్టర్ లు ఉమా శంకర్ ప్రసాద్, కె.వెంకటాచారి, తాండూర్, పరిగి శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి, టి.రామ్మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





## సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సీపీ రష్మీ పెరుమాళ్ --

క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహించాలని సిబ్బందికి పిలుపు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూన్ 2:సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడిన సీపీ రష్మీ పెరుమాళ్, ఎంతోమంది త్యాగాలు, సుదీర్ఘ పోరాటం ఫలితంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందని గుర్తుచేశారు. తెలంగాణ సాధన ఉద్యమంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తూ పోలీసు వ్యవస్థ పోషించిన పాత్ర విశిష్టమైందని పేర్కొన్నారు.పోలీస్ శాఖ అత్యంత క్రమశిక్షణతో కూడిన బలగమని, ప్రతి అధికారి, సిబ్బంది ఆ క్రమశిక్షణను నిరంతరం పాటించాలని సూచించారు. తాము ధరించే ఖాకీ యూనిఫాం సమాజం పోలీసులపై ఉంచిన నమ్మకం, బాధ్యతలకు ప్రతీక అని పేర్కొన్నారు. యూనిఫాం గౌరవం, ప్రతిష్టలను కాపాడేలా ప్రతి ఒక్కరూ నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కుశాల్కర్, అదనపు డీసీపీ (ఏఆర్) సుభాష్ చంద్రబాబు, ఇన్‌స్పెక్టర్లు, పోలీసు అధికారులు మరియు కమిషనరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిర్మూలన పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్



నారాయణపేట జూన్ 2: సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన అవగాహన పోస్టర్ను మంగళవారం జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక మంగళవారం కలెక్టరేట్లో ఆవిష్కరించారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా దీన్ని రూపొందిం చారు. ప్లాస్టిక్ రహిత అడవులు, పర్యాటక ప్రాంతాల కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ వాడకం వల్ల అనేక అనర్థాలు జరుగుతాయని కలెక్టర్ వివరించారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహిత నగరాలుగా మార్చాలని బట్ట సంచులు కాగితపు సంచులలో వస్తువులు తీసుకెళ్లాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఎస్ఆర్వో కమాలుద్దీన్, పద్మారావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆద్యులు జయశంకర్ ఆశయాల సాధనకు కృషి చేస్తాం..బేరి రామచంద్ర యాదవ్

-సామాజిక, ఆర్థిక న్యాయం సాధించే తెలంగాణ కోసం పోరాటం కొనసాగాలి



శేరిలింగంపల్లి, జూన్ 02 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో లింగంపల్లి జయశంకర్ ప్రాంగణంలో తెలంగాణ ఆద్యులు జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి జై తెలంగాణ నినాదాలతో వేడుకలు నిర్వహించారు. బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ..జయశంకర్ ఆశయాల సాధనకు కట్టుబడి ఉంటామని, తెలంగాణలో విద్య, ఉద్యోగాలు, వైద్యం, సామాజిక న్యాయం అందరికీ అందేలా ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. బీసీలకు 42 శాతం, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అభివృద్ధి ఫలాలు పేదలకు చేరాలని, ఉద్యమకారులకు న్యాయం జరగాలని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఆర్కే సాయన్న ముదిరాజ్, అందేల కుమార్ యాదవ్, హరికృష్ణ చారి, మల్లికార్జున్ శర్మ, గోవింద్, సాయిలు, బాల్ రాజు, బ్యాండ్ రమేష్, కిరణ్, ముచ్చర్ల రవీందర్, బీరకోట శేఖర్, ఏం. పరశురాం, ఏం.నరేష్, మనోజ్ ముదిరాజ్, కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి జీపీ లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా

-సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ )



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 2 : ఇందిరమ్మ రాజ్యంలో అన్నివర్గాలకు మేలుజరుగుతుందని సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్(టోనీ) అన్నారు. సింగరేణి గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం సర్పంచి టోనీ మాట్లాడుతూ.. సాధించుకున్న తెలంగాణ గత పదేళ్లలో నిర్లక్ష్యానికి గురైందని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అబివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు,పేదలకు సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, గృహ జ్యోతి పథకం తో పాటు అనేక పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ పథకాలన్నీ అద్భుత ఫలితాలను ఇస్తున్నాయనీ, ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి కూడా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చెప్పారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో వైరా నియోజక వర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో సింగరేణి గ్రామంలో ఒకే సారి రొండు కోట్ల రూపాయలతో సీ సీ రోడ్ల నిర్మాణం జరిగిందని చెప్పారు. బొగ్గు గనుల పుట్టినిల్లయిన సింగరేణి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. రాజకీయాలకతీతంగా అన్నివర్గాల ప్రజలు గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు.

## గిరిజన బిడ్డ ఎస్సై సురేందర్ కు దక్కిన అరుదైన గౌరవం పోలీస్ శౌర్య పతాకానికి ఎంపిక

ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 2 :తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు, అగ్నిమాపక శాఖలలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రభుత్వం సోమవారం శౌర్య పతకాలను ప్రకటించింది.రాష్ట్రవ్యాప్తంగా 10 మందికి శౌర్య పతకాలు ప్రకటించగా సింగరేణి మండలం వెంకట్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని భళ్లునగర్ తండాకు చెందిన ఎస్సై బానోతు సురేందర్ కూడా వీరిలో ఒకరుగా ఎంపికయ్యారు.సురేందర్ కొంతకాలంగా పోలీస్ గ్రేహౌండ్స్ విభాగంలో సబ్ ఇన్స్పెక్టర్ హోదాలో పనిచేస్తున్నారు.తెలంగాణ అవతరణ దినోత్సవం జూన్ 2 సందర్భంగా ప్రకటించిన జాబితాలో ఉన్న పోలీస్ ఉద్యోగులకు ఆగస్టు 15 న స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ శౌర్య పతకాలను ప్రత్యక్షంగా అందజేయనున్నారు.

## సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు.



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ ) సీపీఐ రాజేంద్రనగర్ మండల సమితి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు కన్యాగారి నర్సింహా రెడ్డి బుద్వేల్ లోని సీపీఐ కార్యాలయం లో అయన నాయకులు, కార్యకర్తలులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తొలిదశ ఉద్యమం తో పాటు మలిదశ ఉద్యమంలో కూడా ఎంతోమంది అమరులయ్యారని కొనియాడారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు జె ఆనంద్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి జె విజయనంద్ గౌడ్, సిపిఐ కార్యాలయం కార్యదర్శి జీ సత్యం, భారత జాతీయ మహిళా సమైక్య రాజేంద్రనగర్ మండల అధ్యక్షురాలు మునీశ్వరి, ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండి సలీం సయ్యద్ ఖాజా, సిపిఐ శాఖ కార్యదర్శులు సిహెచ్ నర్సిరెడ్డి, జె సదానంద్ గౌడ్, పాండు, సాబీర్, వాణి, హుస్సేన్ భాయ్, సుశీల, నాగార్జున చారి, శ్రీను, రవి, ప్రభాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## కాశిరెడ్డి గూడల్లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

హాజరైన సర్పంచ్ రామలింగం గౌడ్

వేసవి శిక్షణ శిబిరం నిర్వహణకు 51 వేల అందించిన కుమార్ గౌడ్

గ్రామ ప్రజలకు చెత్త బుట్టల పంపిణీ చేసిన కుమార్ గౌడ్





( లోకల్ గైడ్ షాద్ నగర్)తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవా వేడుకలు ఫరూక్నగర్ మండల పరిధిలోని కాశిరెడ్డిగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ రామలింగం గౌడ్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం సర్పంచ్ రామలింగం గౌడ్ మాట్లాడుతూ... నాలుగు కోట్ల ప్రజల ఉద్యమ ఫలితంగా అమరుల త్యాగాల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. అనంతరం గ్రామ ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేయడానికి చెత్తబుట్టలను గ్రామ ప్రజలకు అందజేయడం జరిగింది. ఈ చెత్త బుట్టలను సీనియర్ నాయకులు కుమార్ గౌడ్ పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా ప్రగతి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరానికి కుమార్ గౌడ్ 51 వేల రూపాయలను సహాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామలింగం గౌడ్ మరియు వార్డు సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు భార్య సంఖ్యలో పాల్గొన్నారు.

## సంతులాల్ పోడ్ తండ గ్రామపంచాయతీలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఎందరో మహనీయుల

ప్రాణ త్యాగ ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుగులోత్ మణి



తెలంగాణ లోకల్ గైడ్ బయ్యారం న్యూస్ జూన్ 2 మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం సంతులాల్ పోడ్ తండ గ్రామపంచాయతీలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని గ్రామపంచాయతీలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సంతులాల్ పోడ్ తండా సర్పంచ్ గూగులోత్ మణి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి హాజరైన గ్రామ కార్యదర్శికి శాలువా తో సన్మానించడం జరిగింది గ్రామం పంచాయతీ సిబ్బంది అయినా కోటయ్య. హమీద్. ఉప్పలమ్మ వారిని కూడా శాలువతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గువులో సర్పంచ్ మణి మాట్లాడుతూ ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితంగానే ఏర్పడ్డ ఈ తెలంగాణ రాష్ట్రం 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలో అడుగుపెడుతున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సంతులాల్ పోడ్ తండ గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మట్ల కిషోర్ గ్రామ కార్యదర్శి శ్రీరామకృష్ణ వార్డ్ మెంబర్స్.ఆశ వర్కర్స్. అంగన్వా టీచర్స్. గ్రామ వివో ఏ. స్కూల్ సిబ్బంది. గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు.

- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

- డివిఎంసి అధ్యక్షుడు కందనెల్లి కిరణ్.



లోకల్ గైడ్ తాండూర్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం వికారాబాద్ కలెక్టరేట్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా డివిఎంసి అధ్యక్షుడు కందనెల కిరణ్ పాల్గొని అమరవీరులకు నివారణ అర్పించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ స్నేహా మెహరతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగాలు నిర్వహించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలని పేర్కొన్నారు.

## : కోట్లాది ప్రజల ఆకాంక్షల ఫలితమే తెలంగాణ రాష్ట్రం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

షాద్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



( లోకల్ గైడ్ షాద్ నగర్)తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారులను ఘనంగా సన్మానించి, వారి త్యాగాలు, సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం కేవలం రాజకీయ పోరాటం కాదని, అది కోట్లాది ప్రజల ఆత్మగౌరవం, స్వాభిమానానికి ప్రతీక అని అన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలను సాకారం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న ఆయన, ఉద్యమకారుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారమైందని అన్నారు. తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారులను శాలువాలతో సన్మానించి వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ ఎస్సి ఎస్టీ కమీషన్ సభ్యులు రాంబాల్ నాయక్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, పీఏసిఎస్ చైర్మన్ బక్కన్న యాదవ్, మాజీ పార్టీ అధ్యక్షులు నటరాజన్, లక్ష్మణ్ నాయక్, మెండే కృష్ణ, కోస్గి శ్రీనివాస్, మాజీ గ్రంథాలయ చైర్మన్ లక్ష్మీ నరసింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్, నాయకులు చేగూరి వేణుగోపాల్, వెంకట్ రెడ్డి, జామీ, నరసింహా రెడ్డి, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# షాద్‌నగర్ సమ్మర్ చెస్ ఛాంపియన్ 3 ఫెస్టివల్ ఘన ప్రారంభం

మేధో వికాసానికి చదరంగం ఉత్తమ సాధనం.మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వం

క్రీడా ప్రోత్సాహానికి తన సహకారం ఎల్లవేళలా ఉంటుంది.

మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్

చదరంగం సృజనాత్మక ఆలోచన వైపు మళ్లిస్తుంది. బండారి రమేష్





( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని పతంజలి యోగ కేంద్రంలో టోర్నమెంట్ డైరెక్టర్ వానరాశి జగన్, చీఫ్ ఆర్బిటర్ బార్లా మణికంఠ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న “షాద్‌నగర్ సమ్మర్ చెస్ ఛాంపియన్--3 ఫెస్టివల్” సోమవారం అట్టహాసంగా ప్రారంభమైంది. చిన్నారులు, విద్యార్థుల్లో మేధస్సు, ఏకాగ్రత, వ్యూహాత్మక ఆలోచనలను పెంపొందించే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ అగ్గనూర్ బస్వం, 25వ వార్డు కౌన్సిలర్ సి. పెంటయ్య, బండారి రమేష్, 27వ వార్డు కౌన్సిలర్ హప్పి, ఎలికట్ట ఉపసర్పంచ్ అభినవ్ హాజరయ్యారు. వారు జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం చెస్ బోర్డుపై తొలి ఎత్తు వేసి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ అగ్గనూర్ బస్వం మాట్లాడుతూ...చదరంగం కేవలం ఆట మాత్రమే కాదని, ఆలోచనా శక్తిని పెంపొందించే మేధో క్రీడ అని పేర్కొన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు మానసిక వికాసం కూడా ఎంతో అవసరమని, అందుకు చెస్ వంటి ఆటలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఓర్పు, ప్రణాళికా నైపుణ్యం, సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకునే సామర్థ్యాలను పెంపొందించడంలో చదరంగం కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు.నిర్వాహకులు మాట్లాడుతూ...వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా చిన్నారుల్లో చెస్ పట్ల ఆసక్తి పెంపొందించేందుకు ఈ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో అండర్--7 నుంచి అండర్--17 విభాగాల వరకు సుమారు 70 మంది బాలబాలికలు పాల్గొని తమ ప్రతిభను చాటుతున్నారని పేర్కొన్నారు.పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మున్సిపల్ వైస్ ఛైర్మన్ అందే మోహన్ చేతుల మీదుగా విజేతలైన 12 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అందే మోహన్ మాట్లాడుతూ... క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. క్రీడారంగ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని, ముఖ్యంగా ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఆర్థికంగా అండగా నిలవడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాంతానికి చెందిన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, క్రీడాభిమానులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని పోటీలను వీక్షించి చిన్నారులను ప్రోత్సహించారు.చదరంగం పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.హిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి బండారి రమేష్ మాట్లాడుతూ...చదరంగం అనేది రాజుల ఆటగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన క్రీడ అని, ప్రతి ఎత్తు జీవితంలో తీసుకునే నిర్ణయాలకు ప్రతిబింబంగా ఉంటుందని హిందూ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. చెస్ బోర్డుపై విజయం సాధించాలంటే ఆలోచన, విశ్లేషణ, సహనం అవసరమైనట్లే జీవితంలో కూడా ప్రతి అడుగు ఆచితూచి వేయాల్సిన అవసరం ఉందన్నారు.నేటి యువత మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలకు ఎక్కువ సమయం కేటాయిస్తున్న తరుణంలో చెస్ వంటి మేధో క్రీడలు వారిని సృజనాత్మక ఆలోచనల వైపు మళ్లిస్తాయని చెప్పారు. ఓటమిని పాఠంగా, విజయాన్ని బాధ్యతగా స్వీకరించడం చెస్ నేర్పే గొప్ప గుణమని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో కూడా చెస్‌కు ఆదరణ పెరగడం శు భపరిణామమని, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులు ఇలాంటి టోర్నమెంట్ల నుంచే తయారవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడాకారులు గెలుపు--ఓటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప్పరి గడ్డ చందు నాయక్, సంస్కృతిక కళాకారులుడ మ్యూజిక్ మాస్టర్స్ ప్రేమ్ కుమార్, కే సురేందర్, తల్లిదండ్రులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధికి కేసీఆర్ పాలనే నిదర్శనం
### కాంగ్రెస్ హయాంలో కుంటుపడిన ప్రగతి -- బీఆర్ఎస్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జూన్ 2: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేటలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా పార్టీ కార్యాలయం, క్యాంప్ కార్యాలయంలో పార్టీ నాయకులు, శ్రేణులు జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ మాట్లాడుతూ, ఉద్యమాలు, త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దేశానికి ఆదర్శంగా నిలిచే అభివృద్ధిని సాధించిందన్నారు. సాగునీరు, తాగునీరు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలుతో తెలంగాణ అన్ని రంగాల్లో ముందంజలో నిలిచిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ, వారి ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధి చెందాలంటే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా టీఆర్ఎస్ జెండా పండుగ --టీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ ఉద్యమకారులకు ఘన సన్మానం




పెద్దపల్లి , జూన్2:(లోకల్ గైడ్ )తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దకాల్వల గ్రామ బస్టాండ్ వద్ద మంగళవారం తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యులు సలేంద్ర కొమురయ్య యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలలో పాల్గొన్న సుమారు 50 మంది ఉద్యమకారులను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సలేంద్ర కొమురయ్య యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు ఎన్నో కష్టనష్టాలు భరించి, జైలు శిక్షలు అనుభవించి, తమ జీవితాలను పణంగా పెట్టారని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఉద్యమకారులకు తగిన గుర్తింపు, సంక్షేమ పథకాలు అందకపోవడం బాధాకరమని అన్నారు. గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వం కూడా ఉద్యమకారుల సంక్షేమంపై నిర్లక్ష్యం ప్రదర్శించిందని విమర్శించారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం, పెన్షన్ కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినా ఆ హామీల అమలుపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు.భవిష్యత్తులో ఉద్యమకారులకు 250 గజాల భూమి, పెన్షన్ మంజూరు చేసి వారి సేవలకు తగిన గౌరవం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఇన్‌చార్జ్ హారికరావు, మంథని ఇన్‌చార్జ్ బొల్లం భూమేష్, బొంగోని శంకరయ్య గౌడ్, సిహెచ్ హనుమాన్లు, కలువల మహేష్, దేవానంది లక్ష్మయ్య, గడ్డం నరసింగం, కలువల తిరుపతి, కలువల రవీందర్, కొమ్ము మల్లేశం, ఊరడి లక్ష్మయ్య, బి. మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లా: అలంపూరు




శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకున్న నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి, రాష్ట్ర కార్పోరేషన్ చైర్ పర్సన్ సరిత, ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా.. అలంపూరు ఆలయ ప్రాంగణం నుండి..సంక్షేమ కార్యక్రమాలను ప్రచారంలో భాగంగా బస్సు యాత్రను జెండా ఊపి ప్రారంభించిన ఎంపీ మల్లురవి..

## : జోగులాంబ గద్వాల జిల్లా:

ఎర్రవల్లి మండలం ధర్మవరం గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న ఇద్దరు మహిళా కూలీలను పాము కాటేసింది. అధికారులు సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. ఉపాధి హామీ పనులు జరుగుతుండగా సకినాబేగం (40), పుల్లమ్మ (43) అనే ఇద్దరు మహిళా కూలీలను పాము కాటేసింది. వెంటనే తోటి కూలీలు కేకలు వేయడంతో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ సాయిబాబా అప్రమత్తమయ్యారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. బాధితులను హుటాహుటిన అలంపూర్ చౌరస్తాలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో వైద్యులు ఇద్దరు మహిళలకు తక్షణమే అత్యవసర చికిత్స అందించారు. యాంటీ-వెనమ్ ఇంజక్షన్లు వేసి ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచారు. ప్రస్తుతం వారిద్దరూ ప్రమాదం నుంచి బయటపడ్డారని, ఆరోగ్యం నిలకడగా, క్షేమంగా ఉందని పంచాయతీ కార్యదర్శి నాగరాజు తెలిపారు.

## మియాపూర్ ఓంకార్ నగర్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### యువశక్తి ప్రోగ్రామ్ ద్వారా యువతకు ఉజ్వల భవిష్యత్తు

### మరింత మంది యువతులు సైన్యంలో చేరేందుకు ముందుకు రావాలి

పెద్దపల్లి, జూన్-02:(లోకల్ గైడ్ )పెద్దపల్లి యువశక్తి ప్రోగ్రామ్‌లో శిక్షణ పొందిన యువతులు సిలివేరి శ్రీజ, చిప్ప శశివర్షిణి భారత సైన్యంలో అగ్నివీర్ వాయు విభాగానికి ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.అగ్నివీర్ వాయు విభాగానికి ఎంపికైన యువతులను సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, దేశ సేవ కోసం భారత సైన్యం, భారత వైమానిక దళంలో చేరడం ఎంతో గౌరవప్రదమైన విషయమని అన్నారు. యువశక్తి ప్రోగ్రామ్‌లో శిక్షణ పొందిన ఇద్దరు యువతులు అగ్నివీర్ వాయు విభాగానికి ఎంపిక కావడం జిల్లా యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లా నుంచి మరింత మంది యువత, ముఖ్యంగా యువతులు భారత సైన్యం, వైమానిక దళం, నౌకాదళం వంటి రక్షణ రంగాల్లో అవకాశాలను సద్వినియోగం చేసుకొని దేశ సేవలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.యువశక్తి ప్రోగ్రామ్ ద్వారా యువతకు అవసరమైన శిక్షణ, మార్గదర్శనం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు సహాయ సహకారాలు అందిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. యువత ఉపాధి, ఉద్యోగ అవకాశాలను సాధించేందుకు ఈ కార్యక్రమం సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన యువతుల తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ జిల్లా అధికారులకు, యువశక్తి ప్రోగ్రామ్ నిర్వాహకులకు, శిక్షణ అందించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువశక్తి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ లెంకల మహిపాల్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కారు కోసం బీజేపీ కార్యకర్తలు కంకణబద్ధులై పనిచేయాలి

రైతుకు భరోసా లేదు-యువతకు ఉద్యోగం లేదు

రాష్ట్ర సంపదను ఢిల్లీ కుటుంబానికి ధారబోస్తున్న రేవంత్ సర్కార్

బీజేపీ అగ్రవర్ణాల పార్టీ కాదు.. పేదలు, బడుగు బలహీన వర్గాల పార్టీ


తెలంగాణ అమరుల ఆకాంక్షలను ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నెహ్రూ జమానా కాదు.. మోదీ జమానా నడుస్తోంది

రాజ్యసభ సభ్యులు, బిజెపి ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ హౌస్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె లక్ష్మణ్



లోకల్ గైడ్ నాగర్‌కర్నూల్,జిల్లా :నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఎందరో అమరుల త్యాగాలతో ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రంలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యాయని రాజ్యసభ సభ్యులు, బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ హౌస్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె. లక్ష్మణ్ తీవ్రస్థాయిలో విమర్శించారు.భారతీయ జనతా పార్టీ నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్




ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన "పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్" జిల్లా స్థాయి శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.కార్యక్రమం ప్రారంభంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేపీ జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు, జిల్లా కార్యదర్శి మరియు శిక్షణ జిల్లా కన్వీనర్ పంజుగుల నాగేందర్ గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, జిల్లా ఇన్‌చార్జ్ కేవీఎల్ఎన్ రాజు, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, మాజీ జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ ఆచారి, సోలంకి శ్రీనివాసులు, నాయకులు జక్కా రఘునందన్ రెడ్డి తదితరులతో కలిసి జాతీయ పతాకం, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి వందేమాతరం గీతాలాపనతో శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డా. కె. లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమం వెనుక ఉన్న అమరుల త్యాగాలను గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని ప్రస్తావిస్తూ, తెలంగాణ ప్రజలు స్వయం పాలన కోసం పోరాడారని పేర్కొన్నారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలన ప్రజల ఆశయాలను దెబ్బతీసిందని, ఆ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మరోసారి తెలంగాణ ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు.ప్రతి మహిళకు నెలకు రూ.2,500 అందిస్తామని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైందన్నారు. రైతులకు ఏటా రూ.15 వేల చొప్పున రైతు భరోసా అందిస్తామని చెప్పి ఇప్పటికీ పూర్తి స్థాయిలో అమలు చేయలేదని, రాష్ట్రంలో రైతుకు భరోసా లేకుండా పోయిందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర సంపదను అభివృద్ధికి వినియోగించకుండా ఢిల్లీ పెద్దల మెప్పుకోసం ఖర్చు చేస్తోందని ఆరోపించారు. ఒకవైపు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేస్తూనే మరోవైపు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమవుతోందని మండిపడ్డారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం వికసిత భారత్ దిశగా వేగంగా ముందుకు సాగుతోందని చెప్పారు. "సబ్కా సాథ్ -- సబ్కా వికాస్" సిద్ధాంతంతో అన్ని వర్గాల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. బీజేపీ అగ్రవర్ణాల పార్టీ కాదని, పేదలు, బడుగు బలహీన వర్గాలు, ఓబీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తున్న పార్టీ అని స్పష్టం చేశారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఉచిత రేషన్, ఆయుష్మాన్ భారత్, ఉజ్వల యోజన వంటి పథకాల ద్వారా కోట్లాది కుటుంబాలకు మోదీ ప్రభుత్వం లబ్ధి చేకూర్చిందన్నారు. దేశంలో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు ద్వారా దేశ సమైక్యతను మరింత బలోపేతం చేశామని తెలిపారు. ఉగ్రవాదం, వేర్పాటువాద శక్తులపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. ఇది నెహ్రూ జమానా కాదు... మోదీ జమానా" అని పేర్కొంటూ దేశ భద్రత, అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం రాజీపడదని స్పష్టం చేశారు.తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడితేనే అభివృద్ధి వేగవంతమవుతుందని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో తెలంగాణ అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని అన్నారు.పార్టీలో పాత కార్యకర్తలను గౌరవిస్తూ, కొత్త కార్యకర్తలను ఆహ్వానిస్తూ బలమైన సంస్థాగత నిర్మాణం దిశగా ముందుకు సాగాలని సూచించారు. రెండు రోజుల శిక్షణ శిబిరాన్ని కార్యకర్తలు క్రమశిక్షణతో, నిబద్ధతతో వినియోగించుకొని ప్రజల్లోకి పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు , జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల నుంచి వచ్చిన పార్టీ మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, శిక్షణ జిల్లా కో-కన్వీనర్లు దుర్గాప్రసాద్, చంద్రకళ, జి. నరసింహ, శ్రీధర్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 60 ఏండ్ల తెలంగాణ కల నిజం అయిన రోజు, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలుతి

### మాజీ శాసనసభ్యులు

### దాస్యం వినయ్ భాస్కర్...వెల్లడి

హనుమకొండ టౌన్ శ్రీనివాస్,జూన్02(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ....తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు 60 ఏండ్ల తెలంగాణ కల నిజం అయిన రోజు త్యాగాలు, పోరాటాల ద్వారా తెలంగాణ ను సాధించిన మహా నాయకుడు, పోరాట యోధుడు కేసీఆర్, కేసీఆర్ 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం చేసి మహాత్మ గాంధీ చూపిన శాంతి మార్గం లో తెలంగాణను సాధించారు. 10 ఏండ్ల పాలనలో తెలంగాణ ను అన్ని రంగాల్లో దేశంలోనే నెంబర్ 1గా నిలిపారు. దేశంలోని అన్ని పార్టీలను ఒప్పించి తెలంగాణ సాధించిన గొప్ప నేత కేసీఆర్, 10 ఏండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ లో కాళేశ్వరం వంటి ప్రపంచంలోనే గొప్ప సాగు నీటి ప్రాజెక్టు కట్టారు. నీళ్లు నిధులు నియామకాల కోసం జరిగిన పోరు...10 ఏండ్ల పాలనలో ఉద్యమ ఆకాంక్షలు అన్ని నెరవేరాయి, కాంగ్రెస్ ఎన్నికల్లో 6 గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి ప్రజల ను మోసం చేసి ఎన్నికల్లో గెలిచిందని అన్నారు.రెండున్నరేళ్ళ లో తెలంగాణ లో అన్ని వర్గాలు మోసపోయి ఇబ్బంది పడుతున్నారని మాట్లాడారు. ఈ రోజు ప్రతిజ్ఞ చేశాం.... తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ఎదురిస్తాం ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు. కేసీఆర్ ని





తెలంగాణ కు మళ్ళీ ముఖ్యమంత్రి చేసి తీరుతాం అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాల్లో భాగంగా మొదట తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి, తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి, భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలాపించారు, భారత రాష్ట్ర సమితి పార్టీ జెండాను ఎగరవేశారు. తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలాపించారు. మలిదశ ఉద్యమ పోరాటంలో ఉద్యమ నేత కేసీఆర్ తో జైలు జీవితం గడిపిన దోకుపర్తి సుబ్బారావు ని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు

# తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధనే లక్ష్యం..

## ప్రజా పాలనతో అభివృద్ధిలో సిద్దిపేట ముందంజ: మంత్రి పొన్నం ప్రభాకర్

### ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం, అమరవీరుల స్థూపానికి నివాళులు --

### 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికతో సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూన్ 2: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిద్దిపేట పట్టణంలోని రంగధాంపల్లి చౌరస్తాలో ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూలమాల వేసి అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోట్లాది మంది ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని, అమరవీరుల త్యాగాలు, ప్రొఫెసర్ జయశంకర్ వంటి మహనీయుల ఆలోచనలు రాష్ట్ర నిర్మాణానికి పునాదులుగా నిలిచాయని పేర్కొన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజా పాలన ప్రభుత్వం తెలంగాణను మరింత అభివృద్ధి, సంక్షేమ దిశగా ముందుకు తీసుకెళ్తోందన్నారు.ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ ద్వారా ప్రభుత్వ పథకాలు గ్రామస్థాయి వరకు చేరువయ్యాయని తెలిపారు. మహాలక్ష్మి, గృహజ్యోతి, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రైతు బీమా, పంట రుణమాఫీ, చేయూత పింఛన్లు వంటి పథకాల ద్వారా జిల్లాలో లక్షలాది మంది లబ్ధి పొందుతున్నారని వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, రైతులకు ఆర్థిక సహాయం, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు.విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, మహిళా సాధికారత, రోడ్డు భద్రత, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి రంగాల్లో జిల్లా విశేష పురోగతి సాధించిందని తెలిపారు. తెలంగాణ అమరవీరుల ఆశయాలను సాకారం చేస్తూ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏలో అంగరంగ వైభవంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గిరిజనుల సమగ్రాభివృద్ధే లక్ష్యం -- ఐటీడీఏ పీవో బీ రాహుల్





భద్రాచలం : లోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో మంగళవారం అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్తూపానికి నివాళులర్పించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటాలు, అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ వసంతంలోకి అడుగుపెట్టిందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనుల సమగ్రాభివృద్ధి కోసం విద్య, వైద్యం, మౌలిక వసతులు, సాగు నీరు, తాగునీరు, స్వయం ఉపాధి తదితర రంగాల్లో ఐటీడీఏ విశేష కృషి చేస్తోందని తెలిపారు. జిల్లాలోని 306 గిరిజన విద్యాసంస్థల్లో 24,345 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, పదో తరగతిలో 90.88 శాతం ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. గిరిజన గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నాయని వెల్లడించారు. అలాగే ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో గిరిజన విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన కుటుంబాలకు వేలాది గృహాలు మంజూరు చేసినట్లు తెలిపారు. అటవీ హక్కుల చట్టం అమలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, యువతకు ఉపాధి అవకాశాలు, ఆరోగ్య సేవల విస్తరణలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. భద్రాచలం గిరిజన మ్యూజియం, భద్రగిరి మార్ట్ వంటి వినూత్న కార్యక్రమాలు గిరిజన సంస్కృతి పరిరక్షణతో పాటు ఆర్థికాభివృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు. గిరిజన ఉత్పత్తులకు మార్కెట్ కల్పించడంతో మహిళా సంఘాలు, యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి చందన, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వృద్ధురాలిపై దాడి చేసి బంగారు నగలు దోచుకున్న నిందితుడికి 2 ఏళ్ల జైలు శిక్ష

చిన్నకోడూర్ పోలీసుల పకడ్బందీ దర్యాప్తుతో నేరం రుజువు -- సిద్దిపేట కోర్టు తీర్పు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూన్ 2: చిన్నకోడూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధురాలిపై దాడి చేసి బంగారు నగలు దోచుకున్న కేసులో నిందితుడికి సిద్దిపేట కోర్టు రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నారాయణరావుపేట మండలం జక్కాపూర్ గ్రామానికి చెందిన దాసరి ఎల్లవ్వ (65) గత ఏడాది సెప్టెంబర్ 23న తన పొలం సమీపంలో రోడ్డు దాటుతుండగా కరీంనగర్‌కు చెందిన నెదునూరి అనిల్ ఆమెపై దాడి చేశాడు. ఒంటరిగా ఉన్న వృద్ధురాలిని లక్ష్యంగా చేసుకుని మెడలో ఉన్న మూడు తులాల బంగారు పుస్తెల తాడు, చెవి కమ్మలు, మటీలను బలవంతంగా గుంజుకుని పారిపోవడానికి ప్రయత్నించాడు. ఈ ఘటనలో బాధితురాలి కుడి చెవి తెగిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి.బాధితురాలు కేకలు వేయడంతో అక్కడి నుంచి వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు వెంటనే స్పందించి నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు చిన్నకోడూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో కీలక ఆధారాలను సేకరించిన పోలీసులు కోర్టులో పకడ్బందీగా చార్జిషీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన సిద్దిపేట ×× అదనపు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి కె. సౌజన్య నిందితుడు నెదునూరి అనిల్‌పై నేరం రుజువైనట్లు తేల్చి రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి. నరసయ్య, సీఐ ఎం. శ్రీను, పూర్వ ఎస్ఐ మహమ్మద్ సైఫ్ అలీ, ప్రస్తుత ఎస్ఐ బి. చంద్రమోహన్, కోర్టు లైజనింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, పోలీసు సిబ్బంది ఎన్. కిష్టయ్యలను పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ అభినందించారు.ఇలాంటి దొంగతనాలు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని సీపీ రష్మీ పెరుమాళ్ హెచ్చరించారు.

# మహావీర్ హాస్పిటల్‌లో వైద్యుడిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

-- డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కన్వీనర్, బీజేపీ తెలంగాణ మెడికల్ సెల్



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా :వికారాబాద్ పట్టణంలోని మహావీర్ హాస్పిటల్‌లో ఇటీవల ఓ రోగి బంధువులు వైద్యుడిపై దాడి చేయడం, ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో దురుసుగా ప్రవర్తించడం అత్యంత విచారకరమైనది, ఖండించదగినదని బీజేపీ తెలంగాణ రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.అదేవిధంగా, కొందరు స్థానిక రాజకీయ నాయకులు ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను వ్యక్తిగతంగా దూషిస్తూ, అవమానకర వ్యాఖ్యలు చేయడం కూడా తీవ్రంగా అభ్యంతరకరమని ఆయన అన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం రాత్రింబవళ్లు సేవలందించే వైద్యులపై, వైద్య సిబ్బందిపై ఇలాంటి ప్రవర్తన సమాజానికి మంచి సంకేతం కాదన్నారు.వైద్యులు తమ విధులను నిర్వర్తిస్తూ రోగుల ప్రాణాలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తుంటారు. అలాంటి సేవాభావంతో పనిచేసే వైద్యులపై దాడులు చేయడం, బెదిరింపులకు పాల్పడడం వల్ల వారి మనోధైర్యం దెబ్బతింటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య వృత్తి గౌరవాన్ని కించపరిచే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించకూడదన్నారు.ఈ ఘటనకు బాధ్యులైన వారిని వెంటనే గుర్తించి, వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వికారాబాద్ పట్టణ సీఐను డాక్టర్ రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు.డాక్టర్లపై దాడులు కొనసాగితే వైద్యులు భయాందోళనలకు గురై సేవలందించడంలో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందాలంటే వైద్యుల భద్రతకు ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, వైద్యులు మరియు వైద్య సిబ్బందికి సురక్షిత వాతావరణం కల్పించాలని ఆయన కోరారు."వైద్యుల భద్రతే రోగుల భద్రతకు పునాది" అని డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

# భాగ్యనగర్ తండాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా

సర్పంచ్ హిరలాల్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 2 : తెలంగాణ రాష్ట్రం అవతరణ దినోత్సవ వేడుకలు భాగ్యనగర్ తండా గ్రామం లో ఘనంగా సర్పంచ్ హిరలాల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. గ్రామ పంచాయతీ కార్యాలయం లో జాతీయ పతక ఆవిష్కరణ అనంతరం సర్పంచ్ హిరలాల్ మాట్లాడుతూ అమరవీరుల స్ఫూర్తి తో తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని , అర్హులైన అందరికి వివిధ సంక్షేమ పథకాలు అందించి సంక్షేమం అభివృద్ధి సమంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు , పంచాయితీ కార్యదర్శి , పంచాయితీ సిబ్బంది, అంగన్వాడీ , ఆశ వర్కర్స్ , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం


రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను అర్పించిన వారి ఆశయాలను నెరవేర్చడమే వారికి నిజమైన నివాళి. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రాష్ట్ర అవతరణ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనం సమర్పించగా, జిల్లా యంత్రాంగం తరఫున మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరుల ఆశయాల సాధనే వారికి నిజమైన నివాళి అని అన్నారు. జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలు అవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు.అమరవీరుల కుటుంబాలకు సన్మానం తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబ సభ్యులను మంత్రి ఆప్యాయంగా పలకరించి సన్మానించారు. ఉద్యమ అమరవీరుల వారి త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు.స్వయం సహాయక సంఘాలకు రూ.57.38 కోట్ల ఆర్థిక సహాయంజిల్లాలోని 672 స్వయం సహాయక సంఘాలకు రూ.57 కోట్ల 38 లక్షల విలువైన చెక్కును మంత్రి అందజేశారు. అదేవిధంగా ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ సంస్థల అభివృద్ధి పథకంకింద యాచారం మండలంలోని రెండు యూనిట్లకు రూ.4.27 లక్షల ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు.ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలురాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను




ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చి సభికులను ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబరిచిన చిన్నారులకు మంత్రి మెమెంటోలు అందజేసి అభినందించారు.అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులు అంతకుముందు కలెక్టరేట్ ఆవరణలోని తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, శంషాబాద్ డీసీపీ,అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కిరణ్మయి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, డీఆర్ఓ శారద తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అమరవీరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం మరింత ప్రగతి సాధిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ శాఖల స్టాల్స్ సందర్శన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్‌ను మంత్రి సందర్శించి, శాఖల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థల చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, కిరణ్మయి, డీఆర్ఓ శారద, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ఉద్యమ కారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేర్చాలి

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు టైగర్ కృష్ణయ్య



వికారాబాద్, లోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన మాటను నెరవేర్చాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు టైగర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వనికి రాబోవు ఎన్నికల్లో ఉద్యమకారులు తగిన గుణపాఠం చెబుతారని, టైగర్.కృష్ణయ్య హెచ్చరించారు.నేడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, వికారాబాద్ జిల్లా కేంద్రం లోని అమర వీరుల స్థూపం వద్ద సహచర ఉద్యమ కారులతో కలిసి, అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.తెలంగాణ ఉద్యమ కారులకు కాంగ్రెస్ పార్టీ , ఎన్నికల సమయంలో ఉద్యమకారుల ఓట్లు కోసం, 250 గజాల ఇండ్ల స్థలాలు, ప్రతినెల పెన్షన్, ఇందిరమ్మ ఇళ్లు, ఉద్యమ కారులకు గుర్తింపు, ఇస్తామని హామీ ఇచ్చి నేటికీ రెండున్నర సంవత్సరాలు గడిచిన కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారు తప్పా, ఇచ్చిన హామీలను మాత్రం నెరవేర్చడం లేదని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగితే, హామీల అమలుకు అనేక నిబంధనలు పెట్టి, నిజమైన ఉద్యమ కారులకు, అన్యాయం చేయాలని చూస్తుందని, విమర్శించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా, రాజకీయాలకు అతీతంగా, నిజమైన ఉద్యమ కారులకు, న్యాయం చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. త్వరలోనే వికారాబాద్ జిల్లాలో నిజమైన తెలంగాణ ఉద్యమ కారుల సమవేషం నిర్వహిస్తామనీ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కారులు శుభప్రద్ పటేల్,జేఏసీ .శ్రీనివాస్. చిగుళ్లపల్లి .రమేష్,ఎం సురేష్, జొన్నల. రవిశంకర్.బి విజయ్ కుమార్, అబ్దుల్. సమద్,ఎ.అంజన్న, జేఏసీ .నర్సింలు, మరాఠీ. శివప్రసాద్, బలరాజ్ నాయక్, మరియు ఉద్యమ కారులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జెండా ఆవిష్కరించిన సర్పంచ్ రాజు నాయక్ ఉపసర్పంచ్ శ్రీనునాయక్



మిడ్జిల్ జూన్ 2(లోకల్ గైడ్ )తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దగుండ్ల తండా గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారుఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజు నాయక్, ఉపసర్పంచ్ శీను నాయక్ మాట్లాడుతూ కోట్లాది తెలంగాణ ప్రజల దీర్ఘకాల ఆకాంక్షను నెరవేర్చుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అలాగే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సహకరించిన సోనియాగాంధీ తెలంగాణ ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రం ఏర్పడిన అనంతరం తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శైలజ మరల బై తాండ టీచర్ శివప్రసాద్ పెద్ద గుండ్ల తాండ టీచర్ ఈవిత అంగన్వాడి టీచర్ మాధవి మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, మధు నాయక్, సిద్దు నాయక్, వాస్య నాయక్, చంద్య నాయక్, నీలమ్మ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షుడిని సన్మానించిన ఎంపీ మరియు ఎమ్మెల్యే



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్.జిల్లా ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన పట్టణ ఆర్యవైశ్య అధ్యక్ష ఎన్నికలలో విజయం సాధించిన బిళ్ళ కంటి హరిబాబును మంగళవారం ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంపీ డాక్టర్ మల్లురవి ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి సన్మానించారు ఈ సందర్భంగా ఆర్య వైశు ్యలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు అనంతరం ఎంపీ మరియు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ఆర్యవైశ్య సమస్యలు పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఆర్యవైశ్యులలోని పేదలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు కొట్ర బలరాం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంకేశ్వరం నిరంజన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు హబీబ్ మాజీ కౌన్సిలర్ జిల్లా కార్యదర్శి కొత్త శ్రీనివాసులు బిజినపల్లి మాజీ జడ్పిటిసి పరుశరాములు తోపాటు పలువురు ఆర్యవైశ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుంది -రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు- జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలతో అభివృద్ధి పథంలో పయనిస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నాయకులు, కార్యకర్తలమధ్య ఎంతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో అమరులయ్యారని వారి ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుక సందర్భంగా అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి ప్రేమ్ దాస్ గౌడ్, కోరని బాల్రాజ్, పలుగు చెరువు మహేష్, సరికొండ వెంకటేష్, ఎన్ ధనుంజయ్, ప్రేమ్ గౌడ్, శ్రవణ్ కుమార్, డేవిడ్, యాదగిరి, బస శ్రీనివాస్, లలిత్ వర్రీ, సోమ శ్రీనివాస్, జయ ప్రకాష్, ముజామిల్ మహమ్మద్, రమాదేవి,గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\